జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php




సంపుటి 16 సంచిక 125 విశాఖపట్నం గురువారం 28 డిసెంబరు 2023 8 పేజీలు వెల : 5.00

## ఇన్‌చార్జ్‌ల నియామకం, అభ్యర్థుల మార్పుతో...

# వైసీపీలో గందరగోళం



అమరావతి: ఇన్‌చార్జ్‌ల నియామకం, అభ్యర్థుల మార్పులు చేర్పుల వ్యవహారంతో వైసీపీలో గందరగోళం నెలకొంది. వైసీపీలోని గ్రూపులు, అసంతృప్తులన్నీ ఒక్కొక్కటీ రోడ్డెక్కుతున్నాయి. ఫలితంగా.. కొత్త ఇన్‌చార్జ్‌ల నియామకం వైసీపీలో సమరానికి దారి తీస్తోంది. తాజాగా.. అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం ఎమ్మెల్యే చిట్టిబాబు అనుచరులు మూకుమ్మడిగా రాజీనామా చేయడం వైసీపీలో కలకలం రేపింది. పవర్ కోసం పర్ఫెక్ట్ ప్లాన్స్ ఇంప్లిమెంట్ చేస్తున్నారు ఏపీ సీఎం జగన్. అయితే.. ఆ స్ట్రాటజీస్ వర్కవుట్ చేసే క్రమంలో సమస్యలు ఎదురవుతున్నాయి. సిట్టింగుల మార్పు అసలుకే ఎసరు తీసుకొచ్చేలా కనిపిస్తోంది.

ఎన్నికల ముంగిట టికెట్ల ఖరారు విషయంలో వైసీపీలో తీవ్ర గందరగోళం నెలకొంటోంది. ఇప్పటికే.. కొంతమందిని మార్చగా.. త్వరలో రెండో జాబితా విడుదల వుతుందంటూ కొద్దిరోజులుగా జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలోనే కొన్ని లీకులు బయటకు రావడంతో.. పలు జిల్లాల్లోని సిట్టింగ్ ఎమ్మెల్యేలు, వారి అనుచరుల్లో టెన్షన్ పుడుతోంది. అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం వైసీపీలోనూ సందిగ్ధం నెలకొంది. ఎమ్మెల్యే చంటిబాబు ప్రధాన అనుచరులు మూకుమ్మడి రాజీనామా చేయడం సంచలనంగా మారింది. తమకంటూ కొన్ని అభిప్రాయాలు ఉంటాయని.. సడెన్‌గా తోట నరసింహానికి సపోర్ట్ చేయమంటే ఎలా చేస్తామని ప్రశ్నిస్తున్నారు. అందుకే.. వైసీపీకి రాజీనామా చేసి త్వరలో టీడీపీలో చేరబోతున్నామని.. తమతో పాటు ఎమ్మెల్యే చంటిబాబును కూడా తీసుకెళ్తామని చెప్తుండడం చర్చకు దారి తీస్తోంది. ఒకవైపు.. పి.గన్నవరం వైసీపీలో రాజీనామాలు ప్రకంపనలు సృష్టిస్తుంటే.. మరోవైపు.. ఆ నియోజకవర్గ సిట్టింగ్ ఎమ్మెల్యే చిట్టిబాబు మాత్రం కాస్త మెత్తబడినట్లుగా మాట్లాడారు.

# బకాయిలు చెల్లించండి...

## లేకుంటే 29నుంచి ఆరోగ్య శ్రీ సేవలు బంద్..




అమరావతి : ఎన్నికలు సమీపిస్తున్న వేళ సీఎం వైఎస్ జగన్ నవ్మెలు, ఆందోళనలు, నిరసనలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు. ఆశావర్కర్లు, సర్వశిక్షాఅభియాన్ ఉద్యోగులు, మున్సిపల్ కార్మికులు. వాలెంటర్లు ఇలా ఒక్కొక్కరు ప్రభుత్వంపై ఆందోళన బాట పట్టారు. తాజాగా వైసీపీ ప్రభుత్వానికి ఆరోగ్యశ్రీ సేవల నెట్ వర్క్ ఆస్పత్రుల యాజమాన్యాలు బిగ్ షాక్ ఇచ్చాయి. పెండింగ్ బిల్లుల చెల్లింపు, శస్త్రచికిత్సల ఛార్జీల పెంపు డిమాండ్లను పరిష్కరించాలని లేని పక్షంలో ఈనెల 29 నుంచి ఆరోగ్య శ్రీ క్రింద రోగులను చేర్చుకోబోమని హెచ్చరించాయి. ఈ మేరకు ఆరోగ్యశ్రీ సేవల నెట్‌వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలు వైసీపీ ప్రభుత్వానికి లేఖ రాశాయి. డిసెంబర్ 15 లోగా అని సమస్యలను పరిష్కరిస్తామంటూ ఆస్పత్రుల యాజమాన్యాలకు గతంలో ప్రభుత్వం హామీలు ఇచ్చి దాన్ని అమలు పరచలేదని లేఖలో ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలోనే తాము ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయాలని భావించినట్లు స్పష్టం చేశారు. ఇప్పటి వరకు రూ. 1000కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు పలు శస్త్ర చికిత్సలకు సంబంధించిన ఛార్జీలను పెంచాలని ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆస్పత్రులు డిమాండ్ చేస్తున్నాయి.

## ఆల్ తెలుగు ప్రజాపార్టీ మేనిఫెస్టో అద్భుతం

### రిటైర్డ్ ఐ ఎ ఎస్ అధికారి కాకి మాధవరావు




విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి): అణగారిన వర్గాలకు రాజ్యాధికారం దక్కాలనే లక్ష్యంతో ఏర్పాటైన ఆల్ తెలుగు ప్రజాపార్టీ(ఎ టి పి పి)తన మేనిఫెస్టో ను ప్రజల ముందుంచగా, పార్టీ మేనిఫెస్టో పై పలువురు సామాజిక వేత్తలు, నాయకులు ప్రశంసలు తెలుపుతున్నారు. ప్రముఖ సామాజిక వేత్త,రిటైర్డ్ ఐ ఎ ఎస్ అధికారి కాకి మాధవరావు ఆల్ తెలుగు ప్రజాపార్టీ మేనిఫెస్టో పై ప్రశంసల జల్లు కురిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతికి ఆల్ తెలుగు ప్రజాపార్టీ మేనిఫెస్టో దోహదపడుతుందని, మేనిఫెస్టో లోని ప్రతీ అంశం అణగారిన వర్గాల సంక్షేమం కోసమేనని అన్నారు. ఈ మేనిఫెస్టో కు ప్రజలు బ్రహ్మరథం పడతారని, రానున్న ఎన్నికల్లో ఆల్ తెలుగు ప్రజాపార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు.

## సముద్ర భద్రతపై ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్‌తో మోడీ చర్చలు



న్యూఢిల్లీ : సముద్ర భద్రతపై ప్రధాని మోడీ సౌదీ అరేబియా ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్‌తో చర్చించినట్లు ప్రధాని కార్యాలయం తెలిపింది. భారత్ మరియు సౌదీ అరేబియా మధ్య వ్యూహాత్మక భాగస్వామ్య భవిష్యత్తుపై హెచ్ఆర్‌హెచ్ మొహమ్మద్ బిన్ సల్మాన్‌తో ప్రధాని చర్చలు జరిపినట్లు పిఎంఓ కార్యాలయం బుధవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపింది. పశ్చిమాసియా పరిస్థితులపై అభిప్రాయాలను పంచుకున్నారని,ఉగ్రవాదం, హింస మరియు ప్రాణ నష్టానికి సంబంధించిన ఆందోళనలపై చర్చించినట్లు పేర్కొంది. ఈ ప్రాంతంలో శాంతి, సుస్థిరత, భద్రత కోసం భారత్‌తో కలిసి పనిచేయడానికి ఆయన సుముఖత వ్యక్తం చేశారని వెల్లడించింది. సముద్ర భద్రత, నావిగేషన్ స్వేచ్ఛను కొనసాగించాల్సిన అవసరాన్ని ఇరువురు నేతలు ఉద్ఘాటించినట్లు ఆ ప్రకటనలో తెలిపింది. ఏడెన్ గల్ఫ్ మరియు అరేబియా సముద్రంలో సరుకు రవాణా నౌకలపై దాడుల ముప్పు పెరుగుతున్న నేపథ్యంలో ఈ చర్చలు జరిగినట్లు తెలుస్తోంది.

## సిఎఎ అమలును అడ్డుకోలేరు : అమిత్ షా



కోల్‌కతా : పౌరసత్వ (సవరణ) చట్టం (సిఎఎ) అమలును ఎవరూ అడ్డుకోలేరని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఇది దేశ చట్టమని అన్నారు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ అంశంపై ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. మంగళవారం కోల్‌కతాలోని నేషనల్ లైబ్రరిలో జరిగిన రాష్ట్ర బిజెపి సోషల్ మీడియా మరియు ఐటి వింగ్ సభ్యుల సమావేశంలో అమిత్‌షా ఈ వ్యాఖ్యలు చేశారు. సిఎఎను అమలు చేయడం పార్టీ నిబద్ధత అని అన్నారు. రాష్ట్రంలోని 42 లోక్‌సభ స్థానాల్లో 35 స్థానాల్లో బిజెపి విజయం సాధిస్తుందని అన్నారు. 2019 ఎన్నికల్లో బిజెపి 18 సీట్లను గెలుచుకుందని అన్నారు. కాగా, సిఎఎని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టిన సంగతి తెలిసిందే. బిజెపియేతర ప్రభుత్వాలు ఆ చట్టాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర అసెంబ్లీల్లో తీర్మానాలను ప్రవేశపెట్టారు.



# ఎన్నికల సన్నద్ధత, నిర్వహణలో ప్రతి దశలోను అప్రమత్తత అవసరం

## జిల్లా ఎన్నికల ప్రధాన అధికారి, కలెక్టర్ పి రాజాబాబు





ప్రజాపాలన ప్రతినిది: మచిలీపట్నం: ఎన్నికల సన్నద్ధత, నిర్వహణలో ప్రతి దశలోను అప్రమత్తత అవసరమని, పారదర్శకత, జవాబుదారీతనం ముఖ్యమని జిల్లా ఎన్నికల ప్రధానాధికారి, కృష్ణాజిల్లా కలెక్టర్ పి. రాజాబాబు స్పష్టం చేశారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని ఆయన చాంబర్ లో జిల్లాలో ని ఈ ఆర్ ఓ లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఎన్నికలకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు మాట్లాడుతూ, కృష్ణాజిల్లాలోని మొత్తం 1752 పోలింగ్ స్టేషన్లలో 79. 77 కన్నా తక్కువ ఓటరు నమోదు జరిగిన పోలింగ్ స్టేషన్లు 415 ఉన్నాయన్నారు. ఆయా ప్రాంతాలనుబట్టి, కారణాలకు అనుగుణంగా ప్రఒక్క తప్పు లేకుండా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని పోలింగ్ శాతం తక్కువగా ఉన్న ప్రాంతాల్లోత్యేక సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. అలాగే ఓటర్ల జాబితాలో ఎక్కడా ఒక్క మరణం కానీ, డబుల్ ఎంట్రీ కానీ ఉండకుండా జాబితా ప్యూరిఫికేషన్ జరగాలని స్పష్టంచేశారు. రాజకీయ పార్టీల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, పారదర్శకంగా పరిష్కరించాల న్నారు. ఈవీఎంలతో పాటు ఎన్నికల నిర్వహణకు అవసరమయ్యే ప్రతి మెటీరియల్‌ను మైక్రోప్లాన్‌కు అనుగుణంగా సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల జాబితా రూపకల్పనలో, రాజకీయ పార్టీల ప్రతినిధుల సలహాలు, సూచలను స్వీకరిస్తున్నామని తెలిపారు. రాజకీయ పార్టీల ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యమిచ్చి వాటిని పరిశీలించి చర్యలు తీసుకోవాల న్నారు. ఫొటో, డెమోగ్రాఫిక్ సిమిలారిటీల పరిష్కారం, ఓటరు కార్డుల డిస్పాచ్, ట్రైనింగ్ సెంటర్స్ నిర్వహణ, ఎన్నికల సిబ్బందికి శిక్షణపై ప్రణాళిక రూపొందించుకోవా లన్నారు. జిల్లాలో ప్రతి ప్రాంతానికీ ప్రత్యేక స్వీప్ ప్రణాళిక అమలు చేయాలని కలెక్టర్ పి. రాజాబాబు సూచించారు. గత ఎన్నికల్లో నియోజకవర్గాల వారీగా, పోలింగ్ స్టేషన్ల వారీగా పోలింగ్ శాతాలను విశ్లేషించుకొని..విస్తృత ప్రజా భాగస్వామ్యంతోనే ఈ కార్యక్రమాలు మంచి ఫలితాలు ఇస్తాయని ఆయన పేర్కొన్నారు. సామాజికంగా బలహీనులు దుర్బలురులు (వల్నరబులిటీ) ప్రాంతాల పై ప్రత్యేకంగా దృష్టిసారించి, అందుకు గల కారణాలను గుర్తించి, సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే సోషల్ మీడియా ఫిర్యాదుల పరిష్కారం, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ), ఎథికల్ ఓటింగ్, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, పోల్ డే మేనేజ్‌మెంట్, ఎన్‌ఫోర్స్‌మెంట్ తదితరాలపై జిల్లా ఎన్నికల ప్రధాన అధికారి,కలెక్టర్ పి. రాజా బాబు జిల్లా అధికారులకు సూచించారు ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారిణి పెద్ది రోజా, అవనిగడ్డ ఈ ఆర్ ఓ ,ముడా విసి రాజ్యలక్ష్మి , మచిలీపట్నం ఆర్డీవో ఎం. వాణి, గుడివాడ ఆర్డీవో పద్మావతి, ఉయ్యూరు ఆర్డీవో డి రాజు, డి ఎస్ ఓ పార్వతి,ఎస్సీ సంక్షేమ సాధికారిత అధికారి షాహిద్ బాబు, ఎస్సి కార్పొరేషన్ ఈ డి చంద్రలీల,కలెక్టరే ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రోటరీ సామాజిక సేవలు ప్రశంసనీయం

### చీరాల ఏరియా ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంటెంట్ డాక్టర్ సుభాషిణి



చీరాల, డిసెంబర్ 27, ప్రజాపాలన ప్రతినిది: రోటరీ సామాజిక సేవలు ప్రశంసనీయమని, చీరాల ఏరియా ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంటెంట్ డాక్టర్ సుభాషిణి అన్నారు.రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో, చీరాల ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల యందు తల్లి, బిడ్డ సంరక్షణ పథకంలో భాగంగా, 20 మంది బాలింతలకు, చంటి పిల్లలకు పౌష్టికాహారం, జుబ్బాలు, పండ్లు, బ్రెడ్లు అందజేశారు. కార్యక్రమంలో రోటరీ ప్రతినిధులు మామిడాల శ్రీనివాసరావు, చీరాల కృష్ణమూర్తి, పోలుదాసు రామకృష్ణ, డా.బాబూరావు, జి.వై.ప్రసాద్, పచ్చిపులుసు వెంకట స్వామి, ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డా.సుభాషిణి, వైద్యశాల స్టాఫ్, రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

# యువతలోని ప్రతిభను వెలికి తీసేందుకే ఆడదాం ఆంధ్ర

### దిరసవంచ సర్పంచ్ రాళ్లపాటి అమిర్ భాషా





ప్రజాపాలన ప్రతినిది: గ్రామాలలో యువత లోని ప్రతిభను వెలికి తీసేందుకే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందని దిశవంచ సర్పంచ్ రాళ్లపాటి అమిర్ భాష తెలిపారు, బుధవారం దిరసవంచ పంచాయతీ పరిధి మైదానం లో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆడుదాం ఆంధ్రా క్రికెట్ క్రీడలను నిర్వహించారు, ఈ పోటీలలో రాజుపేట, కెప్టెన్ బాదుల్లా టీమ్ పెద్దిరాజు పల్లె, కెప్టెన్ గురయ్య టిమ్ లూ తలపడ్డాయి ఈ ఆట పోటీలను సర్పంచ్ అమీర్ భాషా, దగ్గరుండి వీక్షించారు,ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది డిజిటల్ అసిస్టెంట్ చిన్న పెద్దయ్య, పెద్దిరాజు పల్లి టీచర్స్, వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

# గోకవరంలో వైసిపికి షాక్....




గోకవరం ప్రజాపాలన డిసెంబర్ 27 జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం వైసీపీకి గట్టి షాక్ తగిలింది. వైసిపి పార్టీకి మరియు సొసైటీ చైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు వైసిపి సీనియర్ నాయకులు గోకవరం సొసైటీ చైర్మన్ గాజంగం సత్తిబాబు మీడియా సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోకవరంలో పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉందని, ఈ విషయం తనను బాధించిందని ఆయన తెలిపారు. స్థానిక వైసీపీ నేతల తీరు నచ్చక, పార్టీలో వారితో ఇమడలేక వైసీపీని వీడుతున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఇల్లు పథకాన్ని గోకవరంలో నాయకులు గ్రూపు రాజకీయాలు చేసి గోకవరం ప్రజలకు ఇళ్ల స్థలాలు రాకుండా చేశారని స్థానిక వైసిపి నేతలపై ఆయన ఘాటు విమర్శలు చేశారు. ఇటీవలే ఆయన అనుచరులతో సమావేశమై వారి అభిప్రాయాలు తెలుసుకున్నానని ఆయన అన్నారు. ఆయన అనుచరులలో మెజారిటీ సభ్యులు జ్యోతుల నెహ్రూ నాయకత్వంలో పనిచేసేందుకు మొగ్గు చూపారని, వారి కోరిక మేరకు త్వరలో ఆయన అనుచరులతో కలిసి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు గాజింగం సత్తిబాబు మీడియాకు తెలిపారు. ఆయనతోపాటు సుమారు 300 మంది జి.ఎస్.ఎన్ అనుచరులు తెదేపాలో చేరుతున్నట్లు ఆయన ప్రకటించారు... అంతేకాకుండా గోకవరం మండలంలో వైసిపి, తెదేపా, జనసేన మూడు పార్టీలలో ఆయన అభిమానులు ఉన్నారని 2024 సార్వత్రిక ఎన్నికలలో వారందరినీ ఒకే తాటి పైకి తీసుకువచ్చి తెదేపా విజయానికి కృషి చేస్తానని సత్తిబాబు తేల్చి చెప్పారు. జనసేన పార్టీలో ఉన్న యువకులు ప్రజల ప్రయోజనాల దృష్ట్యా తెదేపా జనసేన పొత్తులో భాగంగా ఇరు పార్టీల నాయకులు కలిసి పని చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అనుచరులు పెద్దాడ వెంకన్న దొర, రాయి భద్రం, అరిసెపు రాంబాబు, పల్లెల బాబి, మాదాసు వీరబాబు, గాజింగం బాబ్జి, దోసపాటి చక్రధర్, అంగర సత్తిబాబు, కర్రి శివ,బొర్రా రాజేష్ తదితరులు పాల్గొన్నారు...

# జగ్గంపేట నియోజకవర్గం
# వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కంచుకోట: ఒమ్మి రఘురామ్

### జగ్గంపేటలో క్యాడరే లీడర్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: జగ్గంపేట నియోజకవర్గం వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కంచుకోట అని సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు,కాకినాడ జిల్లా జె సి యస్ కో ఆర్డినేటర్ ఒమ్మి రఘురామ్ అన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలకు పార్టీ శ్రేణులు ఎవరూ ఆందోళన చెందనవసరం లేదన్నారు. జగ్గంపేట నియోజకవర్గం వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి ఎన్నికల ముందు అవసరార్థం కొంతమంది రావడం పార్టీ నుండి కార్యకర్తల నుండి లబ్దిపొంది పదవులు పొందడం తరువాత విమర్శించి వెళ్ళిపోవడం సర్వసాధారణ అయిపోయింది అని అయినా జగ్గంపేట లో వచ్చిన నాయకుల కన్నా క్యాడరే బలమైనదని అన్నారు. 2024లో జగ్గంపేటలో విజయం సాధించి జగనన్నకు హ్యాట్రిక్ విజయం బహుమతిగా అందిస్తామని అన్నారు. త్వరలేనే పార్టీ కార్యకర్తల, అభిమానుల సమావేశం ఏర్పాటు చేస్తామని అందరూ పాల్గొని జగ్గంపేటలో క్యాడర్ బలం ఏమిటో ప్రతిపక్షాలకు తెలియచెపుదాం అన్నారు.

# ఇర్రిపాక శివాలయం వద్దభక్తజన సందోహంతో కోటి మట్టి శివలింగాల తయారీ లో పారిశ్రామికవేత్త కర్రీ రామచంద్రారెడ్డి



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 26: జగ్గంపేట మండలం ఇర్రిపాక ఏలేరు నది తీరన వేంచేసి వన్న భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయం వద్ద నిర్వహించ తలపెట్టిన మహా కుంభాభిషేకం కోసం కోటి మట్టి శివలింగాల తయారీ జరుగుతున్న విషయం విధితవే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని అనేక ప్రాంతాల నుండి ఈ కోటి మట్టి శివలింగాల తయారీ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి అనేక ప్రాంతాల నుంచి భక్తజనం తండోపతండాలుగా ఇర్రిపాక వస్తున్నారు. జగ్గంపేటకు చెందిన ప్రముఖ పారిశ్రామిక కర్రి రామచంద్రారెడ్డి తయారీలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ ఎక్కడో కాశీలో నిర్వహించే కోటి మట్టి శివలింగాల మహాకుంభాభిషేకం ఈ ప్రాంతంలో జ్యోతుల నెహ్రూ నిర్వహించడం అందులో మేము భాగస్వామ్యం కావడం మా పూర్వజన్మ సుకృతమని ఈ ప్రాంత ప్రజలపై ఆ పరమశివునికి కరుణాకటాక్షాలు ఉంటాయని అన్నారు. విశేషంగా విచ్చేస్తున్న భక్తుల కోసం జ్యోతుల నెహ్రూ మధ్యాహ్న భోజన సదుపాయం కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈరోజు మట్టి శివలింగాలు తయారీలో వందలాదిమంది పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జ్యోతుల నెహ్రూ జగ్గంపేట కో-ఆపరేటివ్ రూరల్ బ్యాంక్ శ్రీమతి మణి దంపతులు జ్యోతుల లక్ష్మీదేవి, అనీష్ నెహ్రూ పర్యవేక్షిస్తున్నారు, దుక్కర సూరిబాబు, బండారు సతీష్ జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రోడ్డుపై బైఠాయించిన అంగన్వాడీలు



నూజివీడు, డిసెంబర్ 27, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు పట్టణంలోని ఎమ్మెల్యే మేక వెంకట ప్రతాప్ అప్పారావు నివాసం ఎదుట అంగన్వాడీలు బుధవారం నాడు బైఠాయించి సమస్యలు పరిష్కరించాలని నినదించారు. అంగన్వాడీల నిరవధిక సమ్మె ప్రారంభమై 16 రోజులైనా ప్రభుత్వం స్పందించకపోవడంతో ఏపీ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే నివాసాన్ని సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రం అందించేందుకు అంగన్వాడీలు రాగా పోలీసులు అడ్డుకోవడంతో, రోడ్డుపైన బైఠాయించి “అదరవద్దు, బెదరవద్దు అంగన్వాడీ అక్కలు... జేఏసీ ఉందిగా అంగన్వాడి అక్కలు”అని పాటలు పాడుతూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే అనుయాలు సమాచారం అందించడంతో ద్వారకా ఎస్టేట్స్ లోకి ప్రవేశించిన అంగన్వాడీలు ఎమ్మెల్యే ప్రతాప్ కు వినతి పత్రం అందించారు. అంగన్వాడీల సమస్యలు డిమాండ్స్ తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రతాప్ స్పందిస్తూ సీఎం జగన్ దృష్టికి అంగన్వాడీల వినతులను తీసుకువెళతానన్నారు. అంగన్వాడి మహిళల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు రాజకుమారి, ఆదిలక్ష్మి, పద్మ, మనీ, వసుంధర, జ్యోతి, ఝాన్సీ, పుల్లమ్మ, అన్నమ్మ, కనకదుర్గ, విద్యావతి, తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్లు సమ్మెలో పాల్గొనవద్దు: ఎంపీడీవో, ఎంపీపీ



గోకవరం డిసెంబర్ 27 ప్రజాపాలన ప్రతినిది: గోకవరం మండలంలో సమ్మెలో పాల్గొన్న వాలంటీర్లు తక్షణమే సమ్మెను విరమించాలని గోకవరం ఎంపీడీవో కే పద్మజ్యోతి, ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు పిలుపునిచ్చారు. బుధవారం గోకవరం గ్రామపంచాయతీ కార్యాలయంలో మండలంలో వాలంటీర్లు తో ఎంపీడీవో , ఎంపీపీసమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాలంటీర్లు సమ్మె చేస్తే రాష్ట్రవ్యాప్తంగా చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్త సమ్మెకు వాలంటీర్లు ఎవరు పిలుపు ఇవ్వకుండానే గోకవరం మండలంలో వాలంటీర్లు సమ్మె చేయడం సరైన చర్య కాదన్నారు. ఒకవేళ సమ్మె చేయవలసి వస్తే 15 రోజులు ముందుగా ఎంపీడీవోకు గ్రామపంచాయతీ కార్యదర్శి సమ్మె నోటీసు ఇవ్వాలన్నారు. అటువంటి నోటీసులు ఇవ్వకుండా హఠాత్తుగా సమ్మె చేయడం సరైన చర్య కాదని కావున వాలంటీర్లు తక్షణమే సమ్మె విరమించి విధులు హాజరుకావాలని ఎంపీడీవో, ఎంపీపీ వాలంటీర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లివీరబాబు, ఈఓపిఆర్డి రాజేశ్వరరావు గోకవరం పంచాయతీ కార్యదర్శి టెంకాల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక మండల కమిటీ ఎన్నిక



నందిగామ టౌన్ ప్రజాపాలన ప్రతినిది: ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక ఎన్టీఆర్ జిల్లా పట్టణ కార్యవర్గ సమావేశం ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు అర్లప్ప ఆధ్వర్యంలో నందిగామ మండల కమిటీ ఎన్నిక సమావేశం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి శీలం నాగార్జున, ఉప కార్యదర్శి కే ప్రసాద్, కోశాధికారి పారేప ల్లి సత్యనారాయణ, జిల్లా కోశాధికారి పి. చంద్రశేఖర్ పాల్గొన్నారు మండల నూతన కమిటీ గౌరవ అధ్యక్షు లుగా నల్లాని నరసింహారావు, అధ్యక్షులుగా రాటకొం డ సుభాకర్, ప్రధాన కార్యదర్శి షేక్ నాగుల్ మీరా, కో శాధికారి పఠాన్ ఖుద్దూస్, ఉపాధ్యక్షులు గుత్తా బా లకృష్ణ, మహిళా కమిటీ కన్వీనర్ గా కందిమళ్ళ మా ధవి, కార్యవర్గ సభ్యులుగా ఆవుల పార్వతి, దేవరకొం డ రమాదేవి, బండారు శ్రీనివాసరావు, షేక్ మస్తాన్, గుడిపూడి సతీష్, నెలకుర్తి మస్తాన్, పటాపంచల రా మారావు లను కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరి గింది. ఈ కార్యక్రమాన్ని “దేశమును ప్రేమించుమన్నా మంచియన్నది పెంచుమన్నా ” అనే దేశ భక్తి గీతము తో కార్య క్రమాన్ని ప్రారంభించి ప్రజాస్వామ్య పరిరక్ష ణ ఐక్య వేదిక యొక్క కార్యక్రమాలను పరిచయం చే శారు. రాష్ట్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ భారత రాజ్యాంగము కనీస అవగాహన, సమాచార హక్కు చట్టం, గ్రామ సభలు , లోప భూఇష్ట ఎన్నికల విధా నాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఉచిత శిక్షణా తరగతులు నిర్వహిస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ పనిచేస్తున్నదని తెలిపారు. అనంతరం పట్టణ నూ తన కమిటీ నీ ఏకగ్రీవంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో ఎ న్నిక చేశారు. ఐక్య వేదిక లక్ష్యాల సాధనకు మహిళ లను కూడా భాగస్వామ్యం చేస్తూ మహిళా విభాగం పాల్గొన్నారు

# విద్యార్థులకు ట్యాబ్ లు అందజేసిన వైస్ ఎంపిపి శ్రీవాణి చౌదరి



నూజివీడు, డిసెంబర్ 27, ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఎంపి ఫ్రీ హైస్కూల్ లో సర్పంచ్ తగరం సుజాత, వైస్ ఎంపిపి అక్కినేని శ్రీవాణి చౌదరి అధ్యక్షతన విద్యార్థులకు ట్యాబ్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ అక్కినేని రాము, పాఠశాల కమిటీ చైర్మన్ ఈపిచర్ల డేవిడ్, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్ కు 40బియ్యం మూటల వితరణ



జగ్గయ్యపేట డిసెంబర్ 27 ప్రజా పాలన ప్రతినిధి ప ట్టణంలో టిడిపి జాతీయ కోశాధికారి మాజీ శాసన సభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అధ్వర్యం లో నడుస్తున్న అన్న క్యాంటీన్ కు కొత్తమాసు అన్న పూర్ణమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు కొత్తమాసు రామారావు, ప్రమీలలుఅన్నా క్యాంటీన్ కు 40 రైస్ (బియ్యం) మూటల ను అన్న క్యాంటీన్ భోజన కార్య క్రమానికి వితరణగాను తాతయ్య చేతుల మీదుగా అన్న క్యాంటీన్ నిర్వహకులకు అందజేశారుఈ కా ర్యక్రమంలో కేళి నాగేశ్వరరావు,చిలుకూరి వెంకటేశ్వ ర్లు,అన్నెపాక దుర్గా మహేశ్వరరావు తదితరులు పా ల్గొన్నారు

## సమ్మెల కాలం షురువైంది



నందిగామ డిసెంబర్ 27 ప్రజా పాలన ప్రతినిధి ఇటీ వల కాలంలో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అంగన్వాడి సి బ్బంది మున్సిపల్ కార్మి కులు మండల విద్యాధికారి కార్యాలయంలో పనిచేసే తాత్కాలిక సిబ్బంది తదిత రులు సమ్మె బాట పట్టా రురాష్ట్రవ్యాప్తంగా మున్సి పల్ కార్మికుల సమ్మె పిలు పులో భాగంగా నందిగామ మున్సిపల్ కార్మికులు మో కాళ్లపై రాష్ట్ర ప్రభుత్వానికి నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా సిఐటి ఎన్టీఆ ర్ జిల్లా కార్యదర్శి కే గోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే మున్సిపల్ ఇంజ నీరింగ్ కార్మికుల సమస్య లు పరిష్కరించాలని కార్మికు లందరికీ సంక్షేమ పథకా లు వర్తింపజేయాలని మున్సిపల్ విభాగంలో పనిచేసే కార్మికులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రమాద భీమ సౌకర్యం రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాల ని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో మున్సిపల్ కా ర్యదర్శి సైదా నరేష్ నాగరాజు రూతమ్మ చిన్నమ్మాయి బేబీ కోటేశ్వరావు ఏసోబు లాజరు రామారావు సతీష్ తదితరులు పాల్గొన్నారు

## పట్టణంలో తెదేపా భవిష్యత్తు గ్యారంటీ



నరసాపురం, డిసెంబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం బుధవారం పట్టణంలోని 26వ బూత్ పరిధిలోని 8 ,9వ వార్డులలో నిర్వహించారు. వార్డులోని ఇంటింటికి వెళ్లి రేషన్ పార్టీ అధికారంలోకి వచ్చాక భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో అమలు చేయనున్న పథకాలను ప్రజలకు వివరించారు. భవిష్యత్తు గ్యారంటీ బాండ్లను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ పెమ్మాడి.వెంకట శ్రీదేవి, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లు పెద్దిరాజు, పార్టీ సీనియర్ నాయకులు సంకు భాస్కర నాయుడు గునిశెట్టి రామకృష్ణ, గుడాల సునీత, బస్వానినాగమణి, భోగిరెడ్డి ముత్యం, భూపతి బాబ్జి, వడ్డి రాకేష్, లక్ష్మణ్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో ప్రభుత్వ విప్ గ్రంధి సమీక్ష




భీమవరం, డిసెంబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి) :ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఈనెల 29వ తేదీన భీమవరం పర్యటనకు వస్తున్న నేపథ్యంలో జిల్లా కేంద్రమైన భీమవరం అభివృద్ధికి సంబంధించి పలు వినతులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి సమర్పించనున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. జిల్లా కేంద్రమైన భీమవరం పట్టణాన్ని మోడరన్ సిటీగా అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే పలు చర్యలు తీసుకున్న ఆయన తాజాగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మరికొన్ని అభివృద్ధి పనులకు సంబంధించి వినతులను అందించనున్నారు. ఈ సమీక్షా సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల, మున్సిపల్ ఎంఈ త్రినాధరావు, హౌసింగ్ డిఈ శివరామరాజు, ఆర్ అండ్ బి ఏఈ లోకేశ్వరరావు, డిఇ రామరాజు, పంచాయతీరాజ్ డిఈ స్వామి నాయుడు, ఏఈలు శ్రీనివాస్, శశి కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# నమ్మకద్రోహానికి ప్రతిరూపం జగన్: తోట సీతారామలక్ష్మి




భీమవరం, ప్రజాపాలన ప్రతినిది: నమ్మక ద్రోహానికి నిలువెత్తు రూపం ముఖ్యమంత్రి జగన్ అని విద్యా దీవెన పథకం బటన్ నొక్కాడానికి భీమవరం వస్తున్న జగన్ పర్యటన కోసం దశాబ్దాల నాటి మహా వృక్షాలను నరికివేసి పర్యావరణాన్ని నిర్వీరం చేస్తున్నారని పశ్చిమ గోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి విమర్శించారు. స్థానిక బలుసు మూడిలోని తెలుగు దేశం పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో తోట సీతారామ లక్ష్మీ మాట్లాడుతూ గతంలో భీమవరం పర్యటనకు విచ్చేసిన గత ముఖ్య మంత్రులు, ప్రధాన మంత్రులు పట్టణంలోని రెండు హెలిపాడ్లను వాడుకున్నారని వారి పర్యటనకు ఎటువంటి చెట్లను నరకలేదని రెండు హెలిపాడ్లు ఉండగా లూథరన్ హైస్కూల్ గ్రౌండులోని మరొక హెలిపాడ్ నిర్మించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వంతెనలు, రైల్వే బ్రిడ్జిలకు వైసీపీ రంగులు వేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆమె విమర్శించారు. నమ్మించి వంచిం చడం,వాడుకుని వదిలేయడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఎవరూ సాటి రాలేరని తన స్వార్థ ప్రయోజనాలకోసం ఎవరినైనా బలిపెట్టడానికి వెనకాడని క్రూరుడు జగన్ అని ఆమె ధ్వజమెత్తారు. చెప్పేమాటలకు చేసే చేష్టలకు పొంతనలేని జగన్ లాంటి ముఖ్యమంత్రిని రాష్ట్ర చరిత్రలోనే ఎప్పుడూ చూడలేదన్నారు. 57 నెలల పాలనలో చెప్పిన అబద్దాలు, చేసిన మోసాలు జగన్‌ను నమ్మకద్రోహానికి ప్రతిరూపమని అన్నారు. ఒక్కఛాన్స్ అన్న మాటలు నమ్మి ఓట్లేసిన రాష్ట్ర ప్రజలను మోసం చేసిన ఘనుడు జగన్ అని చేతుల్లో ఎత్తుకుని పెంచిన చిన్నాన్నను చంపిన వారిని కూడా కాపాడుతూ కేవలం ముఖ్యమంత్రి కుర్చీ కోసం జగన్ ఆడుతున్న నాటకాలు యావగింపు కలిగిస్తున్నాయని అన్నారు. జన్మనిచ్చిన జమ్మలమడుగు రుణం తీర్చు కుంటానని చెప్పి అయిదేళ్లు గడిచినా కడప ఉక్కుని గాలికి వదిలి పెట్టడం వంచన కాక మరేంటని ఆమె ప్రశ్నించారు. 30 మందికి పైగా ఎంపీలు,151మంది ఎమ్మెల్యేలను ఇచ్చిన రాష్ట్ర ప్రజల ప్రయోజనాల్ని తన కేసులకోసం, తన కమీషన్ల కోసం తాకట్టు పెట్టడాన్ని వైకాపా భాషలోనే ఏం అంటారో చెప్పాలని నిలదీశారు. కృష్ణా, తుంగభద్ర జలాల్లో రాష్ట్రం నీటి వాటాల్ని పరిరక్షించలేని, ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరాన్ని పూర్తిచేయలేని అసమర్థ ముఖ్యమంత్రని ఆమె తీవ్రంగా విమర్శించారు. తెలిపారు. మండల టిడిపి అధ్యక్ష కార్యదర్శులు రేవు వెంకన్న, కౌరు పృధ్విశంకర్ మాట్లాడుతూ సొంత చెల్లికి, కన్నతల్లికి కూడా ద్రోహం చేసిన జగన్ లాంటి వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండడమే అతిపెద్ద విషాదంగా కనిపిస్తోందని అన్నారు. జగన్ నమ్మి ఓట్లేసి దళితులు, మైనార్టీలు, బీసీలు అందరికీ సంక్షేమ పథకాల్లో కోతలు పెట్టి, కేసులు, అరెస్టులతో వేధించి జగన్ తన నిజస్వరూపం బయట పెట్టుకున్నారని అన్నారు. పట్టణ టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, గూడూరి సుబ్బారావు మాట్లాడుతూ వారంలో రద్దు చేస్తానన్న సీపీఎస్ రద్దు కాలేదని, మెగా డీఎస్సీ,ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్లు జాడలేక పోవడం ఉద్యోగ, నిరుద్యోగ వర్గాల నోట్ల మట్టి కొట్టడం కాదా అని మండిపడ్డారు. అన్నింటికంటే మించి రాష్ట్రంలో సంపూర్ణ మద్యనిషేధం అమలు చేస్తానని అధికారంలోకి వచ్చి మద్యం ఆదాయం తాకట్టు పెట్టి అప్పులు తేవడం కేవలం జగన్‌కు మాత్రమే చెల్లిందని విమర్శించారు.

## కొవ్వూరు ఫోటో గ్రాఫర్ యూనియన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం



ప్రజాపాలన ప్రతినిధి కొవ్వూరు: తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు లో ఫోటో గ్రాఫర్ యూనియన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం బుధవారం కొవ్వూరు కొబ్బరి తోటలో ఉదయం ఎనిమిది గంటల నుంచి ఘనంగా జరిగింది, ఈకార్యక్రమంలో పోలవరం, చాగల్లు,కొవ్వూరు, మండలాల ఫోటో గ్రాఫర్స్ పాల్గొన్నారు,తూర్పు జిల్లా ఫోటో గ్రాఫర్స్ యూనియన్ సంక్షేమ సంగం అధ్యక్షులు గెల్లా రాజబాబు మాట్లాడుతూ యూనియన్ సభ్యులు అందరూ ఒకే కుటుంబంలోని వారి వలే కలసి మెలసి ఉండాలని,ఎవరికైనా ఏదైనా ఆపద వస్తే కుటుంబ భరోసా అనే పథకం క్రింద యూనియన్ తరుపున వారికి మేమున్నాం అనే భరోసా క్రింద ఆర్థిక సహాయం అందించడం ఆనవాయితీగా వస్తోంది అని అన్నారు,ఈకార్యక్రమంలో పెప్సీ



ఏలూరు వారి ద్వారా ధర్మాకోల్ షీట్ తో పొట్రో ఫోటో గ్రఫీ శిక్షణ ఇవ్వడం జరిగింది, తదనంతరం శివరామ కలర్ ల్యాబ్ గోకుల మురళి,పూలవర్తి విశ్వేశ్వర రావు,సత్యరపు రంజిత్ అవినాష్,ముఖ్యఅతిదులుగా విచ్చేశారు ,అవినాష్ మాట్లాడుతూ ఫోటో గ్రఫీ రంగంలో మారుతున్న టెక్నాలజీ కి అనుగుణంగా ఫోటోగ్రఫీ తీయాలని అన్నారు,ఈసందర్భంగా లోటస్ కలర్ ల్యాబ్ అధినేత తేజ మాట్లాడుతూ ఫోటో గ్రాఫర్స్ కు కొన్ని మెళకువలు తెలియచేశారు,ఫోటోగ్రాఫర్స్ కు ఆటల పోటీలు నిర్వహించారు, ఈ పోటీల లో విజేతలకు శివరామ కలర్ లాబ్,జైన్ ఫోటో స్టార్స్,లోటస్ కలర్ ల్యాబ్ వారు,బహుమతులు అందజేశారు,ఈకార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఫోటో గ్రాఫర్స్ చైర్మన్ యం.రాము,పి శ్యాం బాబు,కొవ్వూరు అధ్యక్షులు,ఉండవల్లి అప్పన శ్రీను, కుమార్,యం.భాస్కర్, కార్తీక్,కోశాధికారి శ్రీనివాస్, పి.ఆర్.ఓ.పోసిరత్నం మరియు చాగల్లు, కొవ్వూరు, పోలవరం, తాళ్ళపూడి, ఫోటో గ్రాఫర్ సబ్యులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో చేరిన మార్టూరు మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అశోక్

**కండువా కప్పి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే ఏలూరి**

**అభివృద్ధి సంక్షేమమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం**



పర్చూరు, డిసెంబర్ 27, ప్రజాపాలన : మార్టూరు మండల పరిషత్ ఉపాధ్యక్షుడు, నాగరాజుపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నేత, దాసం అశోక్ కుమార్ తెలుగుదేశం పార్టీలో చేరారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో, అశోక్ కుమార్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే ఏలూరి అశోక్ కు, తెలుగుదేశం పార్టీ కండువా కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ, అభివృద్దే లక్ష్యంగా, తెలుగుదేశం ప్రభుత్వహయాంలో పనిచేశామని గుర్తు చేశారు. గత ఐదేళ్లుగా, రాష్ట్రం అభివృద్ధికి నోచుకోకపోగా,వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయన్నారు. వైసీపీ అసమర్ధ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు, భవిష్యత్తుపై భరోసా లేకుండా పోయిందన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమ న్నారు. రాష్ట్రం గాడిలో పడాలంటే, మళ్ళీ చంద్రన్న పాలన ఆవశ్యకత ఉందని, ప్రజలందరూ ముక్తకంఠంతో కోరుకుంటున్నారన్నారు. దీనికి ఉదాహరణ వైసీపీ యువనేత అశోక్ పార్టీలో చేరడమే అన్నారు. పర్చూరు నియోజకవర్గంతో పాటు,రాష్ట్రాన్ని అద్భుత ఆంధ్రప్రదేశ్ గా, స్వర్ణాం ధ్రగా మార్చడమే చంద్రబాబు లక్ష్యమన్నారు. ప్రజలు, మేధావులు, అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరూ, రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి, అభివృద్ధి, సంక్షేమం చేసే తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలవాలన్నారు. పార్టీలో చేరిన అశోక్ మాట్లాడుతూ,ఎమ్మెల్యే ఏలూరిసాంబ శివరావు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, ఆయన పనితీరు నచ్చి,తెలుగుదేశం పార్టీలో చేరానన్నారు. వ్యవసాయ ఆధారిత నియోజకవర్గాన్ని, సస్యశ్యామలం చేసే దిశగా, ఆయన చేసిన కృషి, అభివృద్ధి ఆయన వైపు తిప్పాయన్నారు. సాంబన్న పై నమ్మకం, ఆయన పట్టుదల, విజన్ నన్ను ఆకర్షించాయన్నారు.

## చీరాల ఎన్.ఆర్.అండ్ పి.ఎం.హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ సేవలు ప్రశంసనీయం

**వృద్ధాశ్రమానికి, మనో వికాస కేంద్రానికి బియ్యం బస్తాలు అందజేసిన అసోసియేషన్**

**అసోసియేషన్ సేవా కార్యక్రమాలను అభినందించిన ఆయా కేంద్రాల నిర్వాహకులు**



చీరాల, డిసెంబర్27, ప్రజాపాలన : చీరాల ఎన్.ఆర్.అండ్ పి.ఎం.హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ సామాజిక సేవలు ప్రశంసనీయమని, చైతన్య మనోవికాస కేంద్రం, కోటయ్య వృద్ధాశ్రమ నిర్వాహకులు,అసోసియేషన్ సభ్యుల సామాజిక సేవాదృక్పధాన్ని అభినందించారు. చీరాల ఎన్.ఆర్ అండ్ పి.ఎం.హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, నిరంతరం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా, అసోసియేషన్ సభ్యులు పచ్చిపులుసు వెంకటస్వామి పుట్టినరోజు సందర్భంగా, ఆయన ఆర్థిక సహకారంతో, ఎన్.ఆర్.అండ్ పి.యం. గ్రౌండ్స్ నందు, కోట య్య అనాధ వృద్ధాశ్రమానికి ఒక బియ్యం బస్తా, చైతన్య మనోవికాస పునరావాస కేంద్రానికి ఒక బియ్యం బస్తా అందజేశారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు అమరా వీరాంజనేయులు, పోలుదాసు రామకృష్ణ, దేగల తిరుపతిరావు, చారుగుళ్ళ ప్రసాద్, చింతా రమే ష్, దండా నారాయణరావు, పూర్ణచంద్రరావు, చలపతి, సుబ్బారావు, ఉస్మాన్, దరియా సాహెబ్, నాగేశ్వరరావు, నారాయణ మూర్తి, జానకిరా మయ్య, కృష్ణ, వాకింగ్ సభ్యులు, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

## సండే స్కూల్ సూపరింటెండెంట్ బ్యాలా లారెన్స్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



చీరాల, డిసెంబర్ 27, ప్రజాపాలన : చిన్ననాటి నుండే పిల్లలకు సండే స్కూల్ ద్వారా, దేవుని మాటలను తెలియజేస్తూ, ఆయన మార్గంలో నడవడానికి కృషి చేస్తున్న, సెయింట్ మార్క్స్ బ్రాంచ్ చర్చ్, పేరాల సండే స్కూల్ సూపరింటెండెంట్ బ్యాలా లారెన్స్ ఆధ్వర్యంలో, ఘనంగా సండే స్కూల్ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా చీరాల మండల తహశీల్దార్ జె.ప్రభాకరరావు, డాక్టర్ ఐ.బాబూరావు, యడం రవిశంకర్, సెయింట్ మార్క్స్ సెయింటినరీ లూథరన్ చర్చ్ పాస్టర్ రెవరెండ్ కె.జోసఫ్ కెరీ, పిసిసి చైర్మన్ డి.అశోక్‌కుమార్, ట్రెజరర్ పి.ఆనంద్ బాబు, కో-ఆప్షన్ నెంబర్ డి.అజయ్ కుమార్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బాలుడు నడవవలసిన త్రోవను, వానికి నేర్పుము, వాడు పెద్దవాడైన దాని నుండి తొలగిపోడు,అన్న బైబిల్ మాటలు, నేడు చిన్నారులకు ఎంతో అవసరం అన్నారు. చిన్నపిల్లలను నా యొద్దకు రానియుడి, వారిని ఆటంకపరచవద్దు అన్న క్రీస్తు మాటలను, ప్రతి తల్లిదండ్రులు ఆచరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు, బ్యాలా లారెన్స్ ఆధ్వర్యంలో శాలువా కప్పి, పూలమాలలు వేసి, ఘనంగా సన్మానం చేశారు. జనవరి నుండి, డిసెంబర్ వరకు సండే స్కూల్ కి వచ్చిన చిన్నారులు, ప్రతి ఒక్కరికి బహుమతులను అందజేశారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 28, డిసెంబరు 2023

# ఇంట్యూష‌నే విద్యా ప్ర‌మాణం

వ్యక్తుల గొప్పతనం వాళ్ల ఎత్తు, పొడవు, లావు, ఆకారాన్ని బట్టి వుండదు. వాళ్ల శీలం, అత్యంత క్లిష్ట సమయాల్లో వాళ్లు తీసుకునే వివేకవంతమైన నిర్ణయాలు చేసే దృఢమైన కార్యాలు వాటిల్లో ప్రస్ఫుటమయ్యే వాళ్ల అంతర్ దృష్టి ని బట్టి ఉంటుంది. అది ఏ రంగమైనా, ఏ కాలమైనా, ఏ ప్రాంతమైనా మనుషుల విజయాల్లో వాళ్ల అంతర్ దృష్టిదే కీలకపాత్ర. అందుకే ఉదయం, సాయంత్రం ట్యూషన్ అంటూ ఉరుకులు పరుగులు పెట్టే స్కూలు పిల్లలతో నేను అంటుంటాను 'ట్యూషన్‌లో ఇంట్యూష‌న్' ఏమన్నా దొరుకుతుందా! అని. ఏ వ్యక్తికి ఆవ్యక్తి తీసుకునే నిర్ణయాలకు అంతర్ దృష్టికి అవినాభావ సంబంధం వుంటుందన్న విషయం ఇటీవలి కాలం దాకా పెద్దలకే తెలియదు. పాపం, ఇంక పిల్లలకేం తెలుస్తుంది? ఆ మాటకొస్తే మహా ఘటికులు అనుకుంటున్న ఒకనాటి గ్రీకు తత్వవేత్తలకే అంతర్ దృష్టి బోధపడలేదంటే ఆశ్చర్యం కాదు. విశ్లేషణ, సామర్థ్యం లేకున్నా ఉద్దేశంలో బలం వుంటే విజయవంతమైన నిర్ణయాలు తీసుకోగలుగు తారని ప్రాచీన తత్వవేత్తలు భావించారు. అంతర్ దృష్టి మానవ నాగరికత ప్రారంభ కాలం నుండి ఉనికిలో వుందని గుర్తించదగిన సాక్ష్యాలను కనుగొనడంలో ఇప్పుడిప్పుడే పరిశోధకులు సమస్యలను ఒక్కటొక్కటిగా అధిగమిస్తున్నారు. గట్ ఫీలింగ్, ఇన్స్టింక్ట్, సిక్త్ సెన్స్ అనే సంబోధనలతో అంతర్ దృష్టిని సైకాలజిస్టులు అధ్యయనం చేస్తున్నారు. హ్యూమన్ ఇంట్యూషన్‌ను గుర్తించడంలో ఉత్తర అమెరికాలోని స్థానిక జాతులు చాలా ముందంజలో వున్నట్టు తెలుస్తున్నది. ఇంతకూ ఇంట్యూషన్ చర్చ ఇప్పుడెందుకు? అంటే, అంతర్ దృష్టి ప్రసాదించాల్సింది చదువులే కనుక. పెంపొందించాల్సింది ఉపాధ్యాయులే కనుక. మాజీ రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ సైతం తన రచనల్లో అనేక సందర్భాల్లో అంతర్ దృష్టిని గురించి ప్రస్తావించారు. అంతర్ దృష్టి జ్ఞానానికి రూపం కాదు, సాధనం అంటూ వ్యక్తి ఎంత జ్ఞాన సంపన్నుడైనప్పటికీ అంతర్ దృష్టి కొరవడితే జీవితం ప్రమాదంలో పడతుందని ఉద్బోధించారు. ప్రతి వ్యక్తి జీవితం అతడి లేదా ఆమె ఎడతెగని జ్ఞాన సంచితం ద్వారా కొలవబడుతుందని ఎపిస్టెమాలజీ చెబుతుంది. అయితే ఎప్పటికప్పుడు పరిస్థితుల పట్ల అవగాహన, ఉత్సుకత రెండూ వ్యక్తి స్థాయిలో నిత్యం జాగృదావస్థలో వుండాలి. అప్పుడే వాళ్లది వివేకవంతమైన మనస్సు అవుతుంది. వివేకవంతమైన మనస్సులోనే జ్ఞానం ఆటుపోట్ల రూపం ధరిస్తుంది. వివేకవంతమైన మనస్సు సాధారణ కృత్యమే అంతర్ దృష్టి. అంతర్ దృష్టికి సంబంధించిన ఒక ఉదాహరణను మీతో పంచుకుంటాను. మీరు కుటుంబంతో ప్రధాన జాతీయ రహదారిపైన కారులో వెళ్తున్నారనుకుందాం. రద్దీ విపరీతంగా వుంది. అకస్మాత్తుగా మీ అంతర్ దృష్టి లేదా సిక్త్ సెన్స్ మిమ్మిల్ని తరువాత వచ్చే ఎక్జిట్‌లో కిందకి దిగి సర్వీస్ రోడ్లో వెళ్లమని చెప్పింది. ఆ ప్రకారంగానే మీరు హైవే దిగి కిందుగా వెళ్తున్నారు. కొద్ది నిముషాల తర్వాత మీ కారుకు సమాంతరంగా హైవేలో ఓ భారీ ప్రమాదం జరిగింది. ఏడెనిమిది వాహనాలు అక్కడికి అక్కడే బూడిద అయినాయి. మీకెందుకో ఎక్జిట్ తీసుకుని కింద నుంచి వెళ్తే బాగుంటుందని పించింది. మీరది వెంటనే చేశారు. తర్వాత ఎక్జిట్‌లో దిగుదామనుకొని నిర్ణయాన్ని వాయిదా వేసి వుంటే మీరూ, కారూ, కుటుంబమూ ప్రమాదంలో దగ్ధమయ్యేటోళ్లు. ఇప్పుడు అంతా క్షేమంగా వున్నారు. కారణం మీ గట్ ఫీలింగ్, ఇన్స్టింక్ట్, సిక్త్‌సెన్స్. ఇక్కడ మీరు 'స్పృహతో కూడిన తార్కికం అవసరం లేని తక్షణ పరిస్థితి పై పట్టును కలిగి ఉండే సామర్థ్యం' ప్రదర్శించారు. దీన్నే అంతర్ దృష్టి అంటారు. ఇంకా స్పష్టత కావాలంటే 'ఆలోచించే మనస్సుకు తదుపరి ఎక్కడ చూడాలో అంతర్ దృష్టి చెబుతుంది' అంటున్న జోనాస్ సాల్క్, అమెరికన్ వైద్యపరిశోధకుడి వ్యాఖ్యను ప్రమాణంగా తీసుకోవాలి. వాస్తవాలు అందుబాటులో లేనప్పు డు, పరిస్థితి గందరగోళంగా వున్నప్పుడు, కష్టాల్లో కఠిన సమయాల్లో ఎవళ్ల అంతర్ దృష్టి వాళ్లకు దారి చూపుతుంది. వృత్తి ఉద్యోగ వ్యాపారాల్లో అవాంఛనీయత అలజడి చొరబడినపుడు యువత కూడా పైనపేర్కొన్న చోదకుడి నిర్ణయం లాంటి నిర్ణయాలనే తీసుకుంటూ వుంటేనే సురక్షితంగా ఉంటారు. గ్లోబలైజేషన్ ఒకప్పుడు ప్రపంచం మొత్తానికి శ్రేయోదాయినిగా ప్రచారమయ్యింది. ఇదే విషయాన్ని థామస్ ఫ్రైడ్ మాన్ తన 'ది వరల్డ్ ఈజ్ ఫ్లాట్: ఎ బ్రీఫ్ హిస్టరీ ఆఫ్ ది ట్వంటీ- ఫస్ట్ సెంచరీ' గ్రంథంలో సమర్థిస్తారు. కానీ అంచనాలు తారుమారై తీవ్ర రాజకీయ సంక్షోభాలు, ఆర్థిక సంక్షోభాలు, అంతర్యుద్ధాలు, వ్యవస్థల దివాలాతో ప్రపంచీకరణ భవిష్యత్తు మునుపెన్నడూ లేనంత అనిశ్చితంగా కనిపిస్తుండటమూ మనం చూస్తున్నదే. దీన్నే 'ది గ్లోబలైజేషన్ మిత్: వై రీజియన్స్ మేటర్' అనే గ్రంథంలో షానన్ కె.ఓ నీల్ విశదీకరిస్తుంది. అంతర్జాతీయ ఆర్థిక ఏకీకరణ ప్రపంచ స్థాయిలో కంటే రీజనల్ గానే చాలా విజయవంతమైందని, విధాన నిర్ణేతలు సరళీకణల ప్రాంతీయ స్థాయిని, పర్యవసానాలను గమనంలో వుంచుకుని భవిష్యత్ వాణిజ్యం పారిశ్రామిక విధానాలను రూపొందించడం అవసరమని నీల్ చెబుతున్నారు. అంతర్ దృష్టిని వింగడిస్తూ ఐన్‌స్టీన్ మహానుభావుడు 'నేను అంతర్ దృష్టిని, ప్రేరణను నమ్ముతాను. జ్ఞానం కంటే ఊహ చాలా ముఖ్యం. జ్ఞానం పరిమితంగా వుంటుంది, అయితే ఊహ మొత్తం ప్రపంచాన్ని ఆలింగనం చేస్తుంది, పురోగతిని ప్రేరేపిస్తుంది, పరిణామానికి జన్మనిస్తుంది. ఖచ్చితంగా చెప్పాలంటే, శాస్త్రీయ పరిశోధనలో అంతర్ దృష్టే నిజమైన విషయం. 'అన్నాడంటే ఇంట్యూషనే విద్యా ప్రమాణమని విద్యా వ్యవస్థ గుర్తెరగాలి. ప్రముఖ రచయిత, కెరీర్ నిపుణురాలు స్టెఫానీ వౌజా అంతర్ దృష్టిని దిశాత్మకం. దిశాత్మక అంతర్ దృష్టి: ఇది మిమ్మల్ని మీ అంతర్గత దిక్సూచితో అత్యంత సన్నిహిత మార్గం లో కలుపుతుంది. మీ లెన్స్ లేదా నమ్మక వ్యవస్థపై ఆధారపడి, మీ ఉన్నత- స్వయం, ఆత్మ, దైవిక స్వభావం, ఉపచేతన మనస్సులను అత్యంత సహజంగా క్షేత్ర స్థాయిలో నిర్ణయాలకు గొప్ప మార్గదర్శనం చేస్తుంది. సామాజిక అంతర్ దృష్టి: ఇది వ్యక్తుల మధ్య కమ్యూనిటీల మధ్య క్రియాశక్తి భావోద్వేగాలను, అట్లాగే ఆయా శక్తులు భావోద్వేగ ప్రకంపనలను పసిగట్టగల సామర్థ్యాన్ని ప్రోది చేస్తుంది. సామాజిక అంతర్ దృష్టి కమ్యూనిటీ భద్రత, రక్షణ, సంబంధ బాంధవ్యాలకు మార్గం వేస్తుంది. సమాచార అంతర్ దృష్టి: ఇది విశ్లేషణ, నమూనా గుర్తింపు, నిర్ణయం తీసుకోవడం కోసం పెద్ద మొత్తంలో డేటాను సంశ్లేషించడంతో పాటు సమాచారాన్ని వేగంగా డీకోడ్ చేయగల సామర్థ్యం.

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
**editor. prajapalana@gmail.com**
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన**
**దినపత్రికలో ప్రచురించబడును**

# ఉక్కు సంకల్పానికి వెయ్యి రోజులు

ఆంధ్ర ప్రదేశ్‌కే మణిహారంగా ఉన్న విశాఖ ఉక్కు ఊపిరి తీసేయడానికి మోడీ ప్రభుత్వం స్ట్రాటజిక్ సేల్ పేరుతో 100శాతం అమ్మకానికి పెట్టింది. 2021 జనవరి 27న కేంద్ర కేబినెట్ ఈ నిర్ణయం ప్రకటించింది. అప్పటి నుంచి విశాఖ ఉక్కు కార్మికులు, కార్మిక సంఘాలు ఏకత్రాటిపై నిలిచి ఉక్కు పరిరక్షణ కు అలుపెరుగని పోరాటం సాగిస్తున్నారు. 2021 ఫిబ్రవరి12 నుండి ఉక్కు ముఖద్వారం కూర్మన్నపాలెం జంక్షన్‌లో నిరాహార దీక్షలు ప్రారంభించారు. వేలాదిమందిని సమీకరించి అనేక రూపాల్లో ఉద్యమం సాగుతోంది. స్టీల్‌ప్లాంటు సంస్థ కార్మికులదేకాదు. ఇది ప్రజల ఆస్థి. మనందరి హక్కు అంటూ వారి ఉద్యమానికి విశాఖ ప్రజలు గొంతు కలిపారు. జిల్లాలోని బిఎంఎస్ యేతర కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలన్నీ కలసి జెఎసిగా ఏర్పడి స్టీల్ పరిరక్షణ కు 2021 ఏప్రిల్ 2 నుండి జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద రిలేనిరాహార దీక్ష శిబిరం ప్రారంభించింది. అప్పటి నుంచి ఈ దీక్షా శిబిరం కొనసాగుతూనే ఉంది. ఈనెల27 నాటికి వెయ్యి రోజులు పూర్తి చేసుకుంటుంది.. జిల్లాలోని అన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలు, కార్యాలయాల ఉద్యోగులు,కాంట్రాక్టు కార్మికులు దీక్షల్లో వున్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, ఆటో, మున్సిపల్, ముఠా, బిల్డింగ్, తోపుడుబళ్లు, సెక్యూరిటీ, ఇంటిపనివారు, షాపులు, ట్రాన్స్‌పోర్టు, ఆశ, అంగన్‌వాడీ, మిడ్డేమీల్ తదితర అసంఘటిత రంగ కార్మికుల ఉద్యమానికి సంఘీభావం తెలిపారు.. యువజనులు, విద్యార్థులు, మహిళలు, బాలలు, కవులు, కళాకారులు, వికలాంగులు, దళితులు, గిరిజనులు, మేధావులు, న్యాయవాదులు, మధ్యతరగతి, అపార్టు మెంట్లు, కాలనీలు, బస్తీల ప్రజలందరి ఉద్యమంగా ఇది రూపుదాల్చింది. కోవిడ్ రోజుల్లో సైతం దీక్షలు కొనసాగడం ఈపోరాట ప్రత్యేకత. విశాఖ స్టీల్‌ప్లాంటు అమ్మకాన్ని సంవత్సరంలో పూర్తిచేయాలని మోడీ ప్రభుత్వం భావించినా అది సాధ్యపడలేదు. కారణం ఉక్కు కార్మికుల



సమైక్యపోరాటం. ఈ పోరాటానికి లభిస్తున్న విశాల మద్ధతు. రాష్ట్ర వ్యాప్త సంఘీభావ ఆందోళనలు. చివరకు ప్రైవేటీకరణ విధానాలను అమలు చేసే రాజకీయ పార్టీలు కూడా ప్లాంటు అమ్మకానికి వ్యతిరేకంగా స్పందించాయి. బిజెపిని ఒంటరి అయింది. మోడీ ప్రభుత్వం ప్రజల మందు ముద్దాయిగా నిలిచింది. అయినా ప్లాంటును నష్టాలపాల్జేసి అమ్మాలన్న కుట్రలను అది విరమించుకోలేదు. దేశంలోని అన్ని ప్రభుత్వరంగ స్టీల్ పరిశ్రమలకు స్వంతగనులు న్నాయి. జిందాల్, టాటా, బ్రహ్మణి స్టీల్స్ ప్రైవేటు సంస్థలకు గనులు కేటాయించారు. కానీ వైజాగ్‌స్టీల్‌కు మాత్రం ఇవ్వడంలేదు. దీనివలన విశాఖ ఉక్కు ఉత్పత్తి ఖర్చు ప్రతిటన్నుకు సుమారు 4వేలు అదనం అవుతోంది. స్టీల్‌ప్లాంటుకు ఏటా కోటి టన్నుల ఇనుపఖనిజం కిరండోల్, బచేరీలోని బైలదిల్లా గనుల నుండి ప్రభుత్వం సరఫరా చేయాలి. కానీ ఈ సంవత్సరం 40లక్షల టన్నులు మాత్రమే సరఫరా చేసింది. మిగతాది కుమారస్వామి, డిపాజిట్ దోనమలై గనులు బల్లారి నుండి తీసుకోమంటున్నది. దీనివలన రవాణా ఖర్చు పెరిగిపోయి, పరిశ్రమ నష్టాలు చవిచూస్తోంది. కోల్ సరఫరా, రైల్వే రేకులు కేటాయింపులోను ఆటంకాలు పెడుతోంది. కావాలని బ్లాస్ట్‌ఫర్నేస్-3ని 2022 జనవరి 27న మూసివేసింది. దీంతో సాలీనా 2లక్షల టన్నులు ఉత్పత్తి నిలిచిపోయి సంస్థ కష్టాల్లో పడింది. విశాఖ ఉక్కు ఉత్పత్తి సామర్థ్యం 3.2మిలియన్‌టన్నుల నుండి 7.3 మిలియన్ టన్నులకు విస్తరించింది. దీనికి అయిన ఖర్చు 18వేల కోట్ల రూపాయలు. కేంద్రం ఒక్కరూపాయి కేటాయించలేదు. మోడీ ప్రభుత్వం కల్పిస్తున్న ఈ ఆటంకాల మధ్య గత 9నెలలకాలంలో ప్లాంటు 19వేలకోట్లు టర్నోవర్ సాధించింది. అయినా !2017 నుండి అమలు చేయాల్సిన కార్మికుల వేతన ఒప్పందాన్ని తొక్కిపట్టింది. అధికారులకు ఈనెల 50శాతం మాత్రమే జీతాలు ఇచ్చారు. పర్మినెంటు కార్మికులకు జీతాలు రావని బెదిరిస్తున్నారు. కాంట్రాక్టర్ల బిల్లులు ఆపేశారు. కాంట్రాక్టు కార్మికులకు 2నెలలుగా జీతాలు లేవు. అడ్వాన్సులు మాత్రమే ఇచ్చారు. మరోవైపు జిఎస్‌టి పేరుతో ప్రభుత్వం 3420 కోట్లు లాగేసుకుంది. ఎన్ఎండిసికి 2000 కోట్లు అప్పు తీర్చారు. బ్యాంకులకు రుణాలు, వడ్డీలు కడుతున్నారు. ప్లాంటును పోస్కో, ఆదానీ తదితర కార్పొరేట్లకు టోకుగా అమ్మే ప్రయత్నాలు ఫలించకపోవడంతో ఇపుడు జిందాల్ స్టీల్‌తో మోడీ ప్రభుత్వం చీకటి ఒప్పందం కుదుర్చుకుంది. ప్లాంటును ముక్కలు ముక్కలుగా వీరిచేతిలో పెట్టే వ్యూహంతో వుంది. అన్యాయం ఎక్కడ జరిగినా ప్రశ్నిస్తానన్న జనసేన అధినేత ద్రోహం చేస్తున్న బిజెపి వంచన చేరారు. తన వారాహి విజయయాత్ర సభల్లో ఎక్కడా ప్లాంటుపై కేంద్రాన్ని నిలదీసిన దాఖలాలేదు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ తెలుగుదేశం పార్టీ, తమ ఎంపిల ద్వారా పార్లమెంటులో ప్రశ్నలు వేయడం తప్ప కేంద్రాన్ని నిలదీసిన స్థితిలేదు. ఇటీవల చంద్రబాబు తనయుడు లోకేష్ యువగళం పాదయాత్రలో కనీసం ఉక్కు దీక్షాశిబిరాన్ని సందర్శించలేదు. యువగళం ముగింపు సభలోనూ కేంద్రాన్ని పల్లెత్తుమాటనలేదు. మోడీగారి 2040 విజన్‌ను చంద్రబాబు ఆకాశానికెత్తారు. ఈ మూడు ప్రధాన పార్టీలు బిజెపి ప్రాపకం కోసం ఆరాటం, అధికార యావతప్ప ప్లాంట్ రక్షణ ఎడల చిత్తశుద్ధిలేదు. స్టీల్‌ప్లాంటు, ప్రభుత్వరంగాన్ని రక్షించకుండా ఈ పార్టీలు విశాఖపట్నం, ఉత్తరాంధ్ర, రాష్ట్ర ప్రయోజనాలు కాపాడలేవు. కేంద్రం మెడలు వంచాలంటే ఉక్కు రక్షణ పోరాటం ప్రజా ఉద్యమం కావాలి. ఈ లక్ష్యంతో సిపిఎం పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఉక్కురక్షణ బైక్‌యాత్ర చేపట్టింది. ప్రజలు విశేషంగా స్పందించారు. దాదాపు 10వేలమందితో స్టీల్ ప్లాంట్ ఆర్చి వద్ద అక్టోబర్ 5న భారీబహిరంగసభ జరిగింది. సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఈసభలో పాల్గొన్నారు. ఇండియా వేదిక భాగస్వామ్య పక్ష పార్టీల మద్దతు కూడగట్టే కృషిజరుగుతోంది. రాష్ట్రంలోని బిజెపి యేతర మిగతా రాజకీయ పార్టీలు కూడా ఈబాధ్యత నిర్వర్తించాలి. లేకపోతే రాబోవు ఎన్నికల్లో వీరికి ప్రజలను ఓట్లడిగే నైతిక హక్కు ఉండదు. ఈఉద్యమ ప్రత్యేకత. ఈలక్ష్యం సాధించేవరకు వెయ్యిరోజులేకాదు ఎన్ని వందల రోజులైనా పోరాటం కొనసాగించాలన్నదే కార్మిక ప్రజాసంఘాల సంకల్పం.

# ట్రక్ డ్రైవర్ల వెతలు తీరేనా ? .. వేతనాలు పెరిగేనా ?



డిసెంబర్ 10 తేదీన కేంద్ర రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ గెజిట్ నోటిఫికేషన్లో ట్రక్ డ్రైవర్లకు మెరుగైన వాతావరణం కల్పించాలనే దష్టితో 2025నం. నుండి నూతనంగా తయారుచేసే యన్2, యన్ 3 ట్రక్కుల డ్రైవర్ కేబిన్లో ఎయిర్ కండిషన్ తప్పనిసరిగా ఉండాల్సిందేని స్పష్టం చేసింది. దీనివలన వేడి వాతావరణంలో పనిచేసే డ్రైవర్లకు అలసట తగ్గి మరింత పని సామర్థ్యం పెరుగుతుందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఇది చాలా మంచి నిర్ణయం. దేశ రవాణాలో డ్రైవర్లు కీలకపాత్ర పోషిస్తున్నారు. దేశంలో 80 లక్షలకు పైగా ట్రక్ డ్రైవర్లు ఉన్నారు. వ్యవసాయ రంగం తరువాత మనదేశంలో అత్యధిక ఉపాధిని కల్పిస్తున్న రంగం రవాణా రంగం. భారత ట్రక్కింగ్ పరిశ్రమ, దేశ ఆర్థిక వ్యవస్థ యొక్క శక్తి కేంద్రంగా ఉంది. జి.డి.పికి 6 శాతానికి పైగా దోహదం చేస్తుంది మరియు మిలియన్ల మందికి జీవనోపాధిని అందిస్తుంది. డ్రైవర్లు చాలా దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారు. వారికి ఆహారము, నిద్ర, విశ్రాంతి తీసుకోడానికి తగు సమయం దొరకడం లేదు. డ్రైవింగ్ సమయంలో వారు నడుపుతున్న ట్రక్కే వారికి ఇల్లు. ఇంకా జాతీయ రహదారుల్లో ట్రక్కుల డ్రైవర్లు చాలా సవాళ్ళను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలను పరిష్కరించి వాళ్లకి నాణ్యమైన డ్రైవింగ్ అనుభవాన్ని, జీవితంపై భరోసా ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉంది. 2022 నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం, భారతదేశం తన దేశీయ సరుకులో 70% రోడ్డు మార్గం ద్వారా రవాణా చేయబడుతుంది. భారతీయ రహదారులపై తిరుగుతున్న ట్రక్కుల సంఖ్య 2022లో 4 మిలియన్ల నుండి 2050 నాటిడిసెం బర్ 10 తేదీనకి 17 మిలియన్లకు చేరుకుందని నివేదికలు చెబుతున్నాయి. 2.2 ట్రిలియన్ టన్నుల-కిమీగా ఉన్న ఈ ప్రస్తుత డిమాండ్ 2050 నాటికి నాలుగు రెట్లు అనగా 9.6 ట్రిలియన్ టన్నుల-కిమీకి పెరుగుతుందని అంచనా. భారతదేశంలో 2.8 మిలియన్ల ట్రక్కులు సంవత్సరానికి 100 బిలియన్ కిలోమీటర్లకు పైగా ప్రయాణిస్తాయి. ట్రక్కులు వాల్యూమ్ ప్రకారం రహదారి వాహనాలలో 2 శాతం మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నాయి.

**ఎదుర్కొంటున్న సవాళ్లు**: ఏది ఏమైనప్పటికీ, ఈ అభివద్ధి చెందుతున్న రంగం సంక్లిష్టమైన సవాళ్ల శ్రేణిని ఎదుర్కొంటున్నది. ప్రతి ఒక్కటి పరిష్కారానికి ప్రత్యేకమైన విధానాన్ని కోరుతుంది. జాతీయ రహదారులలో ప్రయాణం చేస్తున్న ట్రక్ డ్రైవర్లు సరుకులను తక్కువ కాలంలో సుదూర ప్రాంతానికి చేర్చాలని ఒత్తిడి ఉంటుంది. దీని మూలాన రోజులో ఎక్కువ గంటలు డ్రైవింగ్ చేయవలసి ఉంటుంది. ఈ కారణాన్న వాహన వేగాన్ని పెంచుతారు. చాలా మంది డ్రైవర్లు రోజుకు 14 గంటల వరకు డ్రైవింగ్ చేస్తున్నట్లు కొన్ని పరిశోధనలో తేలింది. ప్రమాదాలు పెరగడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది. గణాంకాలు చూస్తే భారతదేశంలో రోడ్డు ప్రమాదాలు 2022 వార్షిక నివేదక ప్రకారం 2022 లో మొత్తం రోడ్డు ప్రమాదాలలో 32.9 శాతం (1,51,997) మరియు మొత్తం మరణాలలో 35.7 శాతం (55,571) జాతీయ రహదారుల పైనే జరిగాయి. నాన్‌స్టాప్ ట్రావెల్ కారణంగా 50% ట్రక్ డ్రైవర్లు డ్రైవింగ్ సంబంధిత ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఎక్కువ గంటలు కూర్చోవడం వల్ల కూడా తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వస్తాయి. టైం లేకపోవడం లేదా వారికి అలవాటైన భోజనం దొరకక 70 శాతం కంటే ఎక్కువ మంది డ్రైవర్లు వేళకి ఆహారం తీసుకోవడం లేదు. ఇంకా ఊబకాయం, మస్క్యులోస్కెలెటల్ (ఎముకలు మరియు కండరాలు) సమస్యలు , అధిక రక్తపోటు, నిద్రలేమి, అధిక ఒత్తిడి స్థాయిలు, డీ హైడ్రేషన్ మొదలగు ఆరోగ్య సమస్యలను ఎదుర్కుంటున్నారు. చాలా మంది నిరక్షరాస్యులు కావడం వలన స్థానిక భాష తెలియకపోవడం వలన అనేక సమస్యలను ఎదుర్కుంటున్నారు. ప్రయాణం మధ్యలో అనారోగ్యానికి గురైతే ఆర్థిక పరిపుష్టి లేక సరైన వైద్యసేవలు పొందలేక పోతున్నారు. వాహనాలు మోరాయించినా, ప్రమాదాలకు గురైనా చాలా ఇబ్బందులు పడవలసి ఉంటుంది. కొన్ని మార్గాలలో దారి దోపిడీలు కూడా జరుగుతున్నాయి. ట్రక్కులలో సరుకును అపహరించుకు పోతున్నారు. దోపిడీ దారులకు అడ్డు తగిలితే డ్రైవర్లను హత్యలు కూడా చేయడానికి వెనుకాడడం లేదు. స్థానిక మద్దతు లభించడం లేదు. డ్రైవర్లు చాలా కాలం ఇంటికి దూరం కావడం వలన మానసిక అనారోగ్యానికి కూడా గురగుచున్నారు. ఇంకా అవాంఛిత లైంగిక కార్యక్రమాల వలన సుఖవ్యాధులు లేదా ఎయిడ్స్ వచ్చే అవకాశం ఉంది. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న డ్రైవర్లకు నెలవారీ జీతాలు ఉండవు. ట్రిప్పు వెళ్లిన రోజులకు మాత్రమే వేతనాలు పొందుతున్నారు. వీళ్ల కుటుంబాన్ని పోషించుకోలేక పోతున్నారు. దీని మూలాన యువత ఈ రంగాన్ని శాశ్వత ఉపాధి మార్గంగా ఎంచుకోడానికి వెనుకాడుతున్నారు. మన దేశంలో ట్రక్ డ్రైవర్ సగటు జీతం సంవత్సరానికి ?3,14,600 (నెలకు ?17,040), ఇది భారతదేశంలోని జాతీయ సగటు జీతం కంటే ?72,900 (-19%) తక్కువ. ఈ రంగంలో అధికారికీకరణ ఇప్పటికీ పరిపక్వ స్థాయిలలో లేనందున, ట్రక్కింగ్ యొక్క వాంఛనీయ సామర్థ్య వినియోగం కోసం నాణ్యమైన డ్రైవర్ల లభ్యత కూడా ఇటీవలి కాలంలో ఈ రంగాన్ని వేధిస్తుంది. భారతదేశంలో డ్రైవర్-టు-ట్రక్ నిష్పత్తి ఇప్పటికీ 1000కి 750 కంటే తక్కువగా ఉంది. ఇది భారతదేశంలోని 25% నుండి 30% ట్రక్కులు కొన్ని సమయాలలో డ్రైవర్లు లేకపోవడం వలన ఖాళీగా ఉండిపోతున్నాయి. కేంద్ర ప్రభుత్వం వీరికి నెలవారీ జీతం వచ్చేటట్టుగా ట్రక్ యజమానులను ఒప్పించాలి. కనీస వేతనం అమలయ్యేటట్లు చూడాలి. హైవే పెట్రోలింగ్ పెంచి దారి పొడవునా వీరు ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించాలి. డ్రైవర్లు కోసం రాత్రి పూట నిద్రించేందుకు వసతి సౌకర్యం ఏర్పాట్లు చేయాలి. హైవే ప్రక్కన ప్రతీ 400 కిలో మీటర్లకు ప్రత్యేకంగా వీరికోసం ఆసుపత్రులు ను నెలకొల్పాలి. ప్రతీ ఒక్క డ్రైవర్ ప్రమాద బీమా పరిధిలోకి వచ్చేటట్లు చేయాలి. ఇవన్నీ ఒకే రోజున జరిగే పనులు కావు. క్రమ క్రమంగా డ్రైవర్లకు సౌకర్యాలు కల్పిస్తే మరింత నాణ్యమైన సేవలను పొందగలం.

# కూలి రేట్లు పెంచాలి: ఏఐటియూసీ




థగుడివాడ : రాష్ట్రవ్యాప్తంగా ఒక లక్ష యాభై వేల మంది ముఠా కార్మికులకు సమగ్ర కార్మిక సంక్షేమ చట్టాన్ని అమలు చేయాలని, ముఠా కార్మికులకు యాజమాన్యాలు ఇస్తున్న కూలీ రేట్లను పెంచాలని ఏఐటీయూసీ నాయకులు చింతలూరి సత్యనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులందరికి ఈఎస్ఐ సౌకర్యాన్ని కల్పించాలని, భవిష్య నిధిని అమలు చేయాలని, 60 సంవత్సరాల నుండి ప్రతి కార్మికునికి సంక్షేమ నిధి నుండి నెలకు రూ.5000 వేలు పెన్షన్ అందజేయాలన్నారు. ఈ సమావేశంలో ఏఐటియూసి నాయకులు డి.రామకృష్ణ, జి.నాగశేషు, వి.దుర్గారావు, ఎం.ఆనంద్, సుధాకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ స్ఫూర్తి మెటీరియల్ సద్వినియోగం చేసుకోండి: డి.వై.ఈ.ఓ పద్మారాణి



గుడివాడ : పదవ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించే లక్ష్యంతో జిల్లా ప్రజా పరిషత్ సౌజన్యంతో విద్యాశాఖ అందిస్తున్న స్ఫూర్తి మెటీరియల్ ను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని, అందరూ ఉత్తీర్ణులు కావాలని గుడివాడ డివిజన్ విద్యాశాఖ అధికారిణి పద్మారాణి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక గాంధీ మున్సిపల్ హై స్కూల్‌లో స్ఫూర్తి పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు అల్లం రామమోహన్‌రావు మాట్లాడుతూ విద్యారంగ సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం జిల్లా పరీక్షల బోర్డు కార్యదర్శి షేక్ జాన్‌సాహెబ్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు కార్యాల యాన్ని ముట్టడించిన అంగన్వాడి సిబ్బంది

నందిగామ డిసెంబర్ 28 ప్రజాపాలన ప్రతినిధి రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీల సమస్యలపై గత 20 రోజు లుగా అంగన్వాడి టీచర్లు ఆయాలు చేస్తున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా బుధవారం ఎమ్మెల్యే మొండి తోక జగన్మోహన్ రావు కార్యాలయాన్ని అనూహ్యం గా ఉద్రిక్తల మధ్య ముట్టడించారు వారి న్యాయపర మైన తమ డిమాండ్లను నెరవేర్చాలని గత ప్రభుత్వం 10500 జీతం ఇస్తే కేవలం వెయ్యి రూపాయిలు మా త్రమే పెంచి తమతో గొడ్డు చాకిరి చేయించుకుంటుం ది ఈ ప్రభుత్వం అని గత 20 రోజులుగా నిరసన తెలి యచేస్తున్నా స్థానిక శాసనసభ్యుడు అయ్యి కనీసం స్పందన లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అవినీతి రహిత పాలన చేయడమే ఆల్ తెలుగు ప్రజా పార్టీ లక్ష్యం

**బద్వేల్ ప్రజానీకానికి ముండ్లపాటి పిచ్చయ్య పిలుపు**



బద్వేల్ ప్రజా పాలన ప్రతినిధి: అవినీతి రహిత పాలన చేయడమే ఆల్ తెలుగు ప్రజా పార్టీ ముఖ్య సిద్ధాంతమని పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముండ్లపాటి పిచ్చయ్య కోరారు బుధవారం నాడు బద్వేల్ లో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార పార్టీగా ఆల్ తెలుగు ప్రజా పార్టీ వస్తుందన్నారు, ఆల్ తెలుగు ప్రజా పార్టీ మేనిఫెస్టో విడుదల సందర్భంగా బీసీని సీఎం చేయడం ప్రతి కుటుంబాన్ని లక్షాధికారి చేయడం అవినీతి రహిత పాలన చేయడం భూమిలేని నిరుపేదలకు మూడు ఎకరాలు భూమి ఇవ్వడం నిరుపేదలకు చౌకగా రుణం అందించడం ప్రతి వారికి ఉచిత విద్యను అందించడం అలాగే ప్రతి వ్యక్తికి ఉచిత వైద్య సౌకర్యం ఏర్పాటు చేయడం రాష్ట్రములో గుడిసెలేని రాష్ట్రంగా తయారు చేయడం నిరుద్యోగ నిర్మూలన చేయడం ప్రధానంగా మేనిఫెస్టో ఉందని రాష్ట్రంలో మద్యం బంద్ చేయించడం ప్రతి ఒక్కరికి న్యాయ పరంగా ఉచితంగా సాయం చేయడం రైతులకు ఉచితంగా సబ్సిడీతో రుణాలు అందించడం జనాభాను బట్టి రిజర్వేషన్లు కల్పించడం ఆల్ తెలుగు ప్రజా పార్టీ యొక్క సిద్ధాంతాలని వీటన్నిటిని అమలు చేయడం ఆల్ తెలుగు ప్రజా పార్టీ ముఖ్య ఉద్దేశమని రాష్ట్రంలోని ప్రజలందరూ ఈ మేనిఫెస్టోల వల్ల అభివృద్ధి మార్గంలో పైనుంచి దానికి వీలు ఉంటుందని అన్నారు ముఖ్యంగా రాష్ట్రంలో అత్యధిక జనాభా గల బీసీలను ఒకసారి సీఎం చేయడం మన కర్తవని అందుకు ప్రతి పౌరుడు ముందుకు రావాలన్నారు ఈ విషయాలపై ఈనెల 30వ తేదీన విజయవాడలో జరిగే సమావేశానికి పేద బడుగు బలహీన వర్గాల వారు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు స్వాతంత్రం వచ్చి నాప్పటినుండి అగ్రకులస్తులే పాలకులుగా ఉన్నారని ఓట్లు మనవి సీట్లు వాళ్ళవిగా భావించుకుంటూ మనలను కరివేపాకు వాడుకుంటున్నారని ఆ విధానం మారాలని మనం కూడా పాలకులుగా తయారయ్యేదానికి కలిసికట్టుగా రావాలన్నారు అగ్రకుల వారి దగ్గర మనం బానిసగా బతుకుట కంటే అంబేద్కర్ ఇచ్చిన వజ్రాయుధం లాంటి ఓటుతో మనమంతా స్వేచ్ఛగా మన నచ్చిన వ్యక్తిని ఎన్నుకోవాలని అందులో బహుజనులకు ప్రథమ స్థానం ఇచ్చి వారికి ఓటు వేయాలని కోరారు రాష్ట్రంలోని 175 స్థానాల్లో ఆల్ తెలుగు ప్రజా పార్టీ పోటీలో ఉంటుందని బహుజనుల సత్తా ఏమిటో 2024 ఎన్నికల్లో చూపించాలని కోరారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన గ్రంధి



భీమవరం, డిసెంబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి) : భీమవరంలో ఈనెల 29 న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో గ్రంధి వెంకటేశ్వరరావు ప్రభుత్వ జూనియర్ కాలేజీ వద్ద బహిరంగ సభ వేదికను ఏర్పాటు చేశారు. ఈ ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ బుధవారం పరిశీలించారు. సుమారు 50 వేల మందికి పైగా విద్యార్థులు, ప్రజలు హాజరయ్యే ఈబహిరంగ సభ వేదిక నుండే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు జగనన్న విద్యాదీవెన పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ నిధులను విడుదల చేయనున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటనను విజయవంతం చేసే దిశగా ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్ పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నారు. పట్టణంలోని లూథరన్ గ్రౌండులో ఏర్పాటుచేసిన హెలిపాడ్ నుండి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సుమారు మూడు కిలోమీటర్ల మేర రోడ్ షో చేసుకుంటూ బహిరంగ సభ వేదిక వద్దకు చేరనున్న నేపథ్యంలో దారి పొడవునా ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలకనున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.

# కరాటేలో గోల్డ్ మెడల్స్ సాధించిన నూజివీడు విద్యార్థులు




నూజివీడు, డిసెంబర్ 27, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు పట్టణం సెయింట్ థామస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కు చెందిన చిన్నారి విద్యార్థులు కరాటే పోటీలలో "టీం కటా"విభాగంలో గోల్డ్ మెడల్స్ సాధించినట్లు కోచ్ జాస్తి విద్యాధర్ తెలిపారు. నూజివీడులో ఆయన మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ అమరావతిలో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ -2023లో 6వ తరగతి చదువుతున్న విద్యార్థులు రాజులపాటి రోహిత్, బట్లూరి నందగోపాల్, ఏడవ తరగతి విద్యార్థి ఆల నీరజ్ జయకృష్ణ లు గోల్డ్ మెడల్స్ సాధించినట్లు చెప్పారు. ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో విజయం సాధించి గోల్డ్ మెడల్స్ పొందిన విద్యార్థులను పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు. ఈ సందర్భంగా కరాటే కోచ్ జాస్తి విద్యాధర్ మాట్లాడుతూ చిన్న వయస్సులోనే కరాటే పట్ల ఆసక్తి చూపుతూ టీం కటా విభాగంలో గోల్డ్ మెడల్స్ సాధించడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. మరో ముగ్గురు బాలికలను శ్రీలంక, కొందరు విద్యార్థులను నేపాల్ ప్రాంతాలలో కరాటే పోటీలకు పంపగా మెడల్స్ సాధించినట్లు చెప్పారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మూడు రకాలైన క్రీడలలో విద్యార్థులు నైపుణ్యత సాధించి ఉండడంతో మెరుగైన ఫలితాలు, అవకాశాలు పొందవచ్చు అన్నారు. ఇటీవల పామర్రులో కరాటే ద్వారా ఓ బాలికకు కేంద్ర ప్రభుత్వ సంస్థ పోస్టల్ శాఖలో ఉద్యోగం పొందినట్లు చెప్పారు. కరాటే సర్టిఫికెట్స్, మెడల్స్ ద్వారా ట్రిపుల్ ఐటీలలో, విదేశాలలో ఉన్నత విద్యలు, ఉద్యోగాలు పొందేందుకు చక్కని అవకాశంగా ఉంటుందని పేర్కొన్నారు. దేహదారుఢ్యం, మానసిక పరిపక్వత, ఆపద సమయంలో తమని తాము రక్షించుకొని, ఇతరులకు రక్షణ కవచంగా నిలిచేందుకు కరాటే ఎంతగానో దోహదపడుతుందని సోదాహరణంగా వివరించారు. చిన్నారి విద్యార్థులు చదువుతోపాటు ప్రతి ఒక్కరూ కరాటేలో శిక్షణ పొందడం ఎంతో అవసరమన్నారు. నూజివీడు పరిసర ప్రాంతాలలో అందరికీ అందుబాటులో ఉంటూ శిక్షణ అందిస్తున్నట్లు కోచ్ విద్యాధర్ వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రెవరెండ్ బ్రదర్ చిన్నపరెడ్డి, బ్రదర్ సృజన రెడ్డి లు మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కరాటేలో గోల్డ్ మెడల్స్ సాధించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. మరిన్ని మెడల్స్ సాధించాలని ఆకాంక్షించారు. ఈ విద్యార్థులు జీవితంలో అత్యున్నత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వదించారు. పాఠశాల ఉపాధ్యాయులు మారుమూడి రణధీర్, తదితరులు కరాటేలో గోల్డ్ మెడల్స్ సాధించడం విద్యార్థులను అభినందించారు.

# పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు జగన్ మోహన్ రెడ్డి కృషి

## ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



చందర్లపాడు డిసెంబర్ 27 ప్రజా పాలన ప్రతినిధిమం డలంలోని మునగాలపల్లి గ్రామంలో "గడపగడ పకు -మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ - ప్రజల సమస్యలను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు అడిగి తెలుసుకున్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం- అభివృద్ధి లక్ష్యంగా ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పని చే స్తుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మ న రాష్ట్రంలో పథకాలను రూపొందించి సమర్థవంతం గా సీఎం జగన్ అమలు చేస్తున్నారని కొనియాడారు. పథకాల ద్వారా మహిళలకు, రైతులకు, కార్మికులకు ఆర్థిక చేయూత అందజేస్తూ వారి జీవితాల్లో వెలు గు లు నింపేలా కృషి చేస్తున్నారన్నారని తెలిపారు. అదే విధంగా గత తెలుగుదేశం ప్రభుత్వంలో వారు చేసిన అక్రమాలు ఒక్కటిగా అన్ని బయటకు వస్తున్నాయని, చేసిన తప్పులకు- అవినీతికి మూల్యం చెల్లించవల సిందేనని చెప్పారు. గత ప్రభుత్వ పాలనలో దోపిడీ యే కొనసాగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు రానున్న ఎన్నికల్లో పారదర్శక పాలన అందిస్తున్న వైయస్ జ గన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి అండగా నిలవాలని ప్రజలను ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు కోరారుఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతిని ధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వాలం టీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు ..

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకుంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలకు మీ కలం ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలనుకుంటున్నారా? ఇంకెందుకు ఆలస్యం...?
మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి....
జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా, మండలాల వారీగా విలేకరులను ఆహ్వానిస్తుంది
అర్హత : నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగే సత్తా ఉండాలి
వివరాలకు ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి..:
సెల్ : 8886022523, 9000621111,9848725373

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన దినపత్రికలో
పుట్టినరోజు / ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు రూ. 500
కోర్టు నోటీసులు / పబ్లిక్/ కంపెనీస్ నోటీసులు రూ. 600
Contact : 8886022523, 9000621111, 9948725373

Serves Members Serves People Connects Members
SNEHA CLUB
Pay Back to Society... Not to criticise any one...
All the donation to SNEHACLUB are exempted fromincome tax under section 80G of income tax act, 1961
Join & Support
Let this MISSION reach to the ROOTS of the SOCIETY for extending MUTUAL HELP
WE DARE ... to achieve what we wish
WE CARE ... to support us
Contact: 7416358036

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన దినపత్రికలో
మంత్లీ అడ్వర్టైజ్‌మెంట్స్
4x5. Rs. 13,000/- p.m.
8x10. Rs. 24,000/- p.m.
12x10. Rs. 36,000/- p.m.
5 లైన్ల క్లాసిఫైడ్ యాడ్ రూ. 5000/- p.m.
Quarter Page (16x20) Ad (1st Page) Rs. 96,000/- p.m.
Contact : 8886022523, 9000621111, 9948725373

SNEHA MACS LTD Ph : 7660027682
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
స్నేహ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువుకు, పెళ్ళికోసం కానుకగా
5 సం.ల ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై 12% వడ్డీ
గత 20 సం॥లుగా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం
H.NO. NO. 6-2-19/3/12, 3rd Floor, Doulat Plaza, Lakdikapool, Hyderabad, Telangana.
Email : snehamacsltd@gmail.com

bahujan bazaar
మీరు కోరుకున్న పుస్తకాలు / ప్రొడక్ట్స్ మీ ఇంటికి వద్దకే చేర్చే ఆన్లైన్ షాపింగ్
To Order Visit : www.bahujanbazaar.in
Contact No. : 8886022523

SNEHA MACS LTD Ph : 040-23233989
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
Regd. No. TS/ DCO/HYD/MACS/2017?314 Dt 30th May 2017
స్నేహ పెన్షన్ స్కీమ్
చేరండి ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోండి
01 జనవరి 2021 నుండి 7 సం॥ల పాటు డిపాజిట్ చేసిన వారికి డబుల్ ఎమౌంట్ ఇవ్వబడును
సంవత్సరానికి 11% వడ్డీ ఇవ్వబడును
మీ డిపాజిట్ లభించే వడ్డీ
రూ. 1,00,000/- రూ. 11,000/-
రూ. 5,00,000/- రూ. 55,000/-
రూ. 10,00,000/- రూ. 1,10,000/-
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువుకు, పెళ్ళికోసం కానుకగా
మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)
డాక్టర్ కె. శివభాగ్యారావు IRS, VRS చైర్మన్
ఎస్. రామకృష్ణ మ్యాక్స్ ప్రెసిడెంట్, సెల్: 9133312134

కావలెను
స్నేహ గ్రూప్ విజయవాడ, గుంటూరు, వైజాగ్ హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315

# ప్రశాంత్ తో టీడీపీకి లైఫ్ వచ్చేనా

విజయవాడ, డిసెంబర్ 27,ప్రజా పాలన ప్రతినిధి: ఆ మధ్య కేటీఆర్ తో ఇంటర్వ్యూ చేస్తున్నప్పుడు అసలు మీకు పొలిటికల్ స్ట్రాట జిస్టులతో అవసరమేంటి? మీరు ఏం చేయాలో కూడా వాళ్లే చెబితే ఇక మీరు ఎందుకు? ప్రజలకు, మీకు మధ్య మూడోవాడు దూరి ఏం చేయాలో చెబుతుంటే ప్రజా ప్రతినిధులుగా మీరు ఎన్నికవ్వడం దేనికి? అని ఆంధ్రజ్యోతి ఎండి వేమూరి రాధాకృష్ణ ప్రశ్నించాడు. ఇది ఒక రకంగా డిబేటబుల్ ప్రశ్న. కానీ ఇదే రాధాకృష్ణ కు త్వరలోనే అటువంటి ఒక పొలిటికల్ స్ట్రాటజిస్ట్ తన కు అత్యంత ఇష్టమైన చంద్రబాబు నాయుడు కు పని చేస్తాడని ఊహించి ఉండడు కావచ్చు. ఎందుకంటే త్వరలోనే ఏపీలో ఎన్నికలు జరగబోతున్నాయి కాబట్టి.. తనకు ఇప్పుడు విజయం అనివార్యం కాబట్టి.. చంద్రబాబు నాయుడు బిహారీ పీకే తలుపు తట్టాడు. వాస్తవానికి పీకే అంత ఫామ్ లో లేడు. పైగా ఐ ప్యాక్ నుంచి బయటికి వచ్చానని అప్పట్లోనే చెప్పాడు. అయితే మొన్నటిదాకా ఇదే ప్రశాంత్ కిషోర్ జగన్మోహన్ రెడ్డికి పనిచేశాడు. 2019 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావడానికి ప్రశాంత్ కిషోర్ తెరవెనుక భారీ కసరత్తు చేశాడు. అయితే అప్పట్లో కోడి కత్తి వ్యవహారం తెరపైకి వచ్చినప్పుడు ప్రశాంత్ కిషోర్ ను చంద్రబాబు



నాయుడు పలు విధాలుగా ఆరోపించాడు. ఆయన బిహారి వ్యక్తి అని, అటువంటి వ్యక్తి ఇస్తున్న సలహాలతో రేపు జగన్ అధికారంలోకి వస్తే రాష్ట్రం అదేవిధంగా అవుతుందని అప్పట్లో ఆరోపించాడు. ఆ తర్వాత సీన్ కట్ చేస్తే అదే బిహారీ వ్యక్తి అవసరం ఇప్పుడు చంద్రబాబుకు పడింది. దీనినే కర్మ సిద్ధాంతం అంటారు కావచ్చు. కానీ చంద్రబాబు నాయుడు గత ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పీకే తలుపు తట్టాడు కావచ్చు. ఇక్కడ ప్రశాంత్ కిషోర్ అంతా ఫామ్ లో లేడు. ఎందుకంటే ఆయన గతంలో పనిచేసిన వారంతా ఓటమి బాట పట్టారు. పంజాబ్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి సలహాదారుగా పనిచేశాడు. అక్కడ జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపో యింది. తర్వాత కర్ణాటక ఎన్నికల్లోనూ తన మార్క్ పైత్యాన్ని ప్రదర్శిస్తే బయటికి వెళ్లిపో అని కాంగ్రెస్ పార్టీ పంపించేసింది. 2014 ఎన్నికల్లో బిజెపికి పని చేసిన ప్రశాంత్ కిషోర్ ను.. కొంతకాలానికి నరేంద్ర మోడీ బయటికి పంపించాడు. ప్రశాంత్ కిషోర్ గ్రూపులో గతంలో పనిచేసిన రాబిన్ శర్మ, ఇతర వ్యక్తులు వేరు కుంపట్లు పెట్టుకున్నారు.. ప్రస్తుతానికి టీడీపీ సోషల్ మీడియా విభాగాన్ని రాబిన్ శర్మ పర్యవేక్షిస్తున్నారు. సునీల్ కాంగ్రెస్ పార్టీ బాధ్యతలను చూస్తున్నారు. మొన్నటి కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆయనే తన భుజస్కంధాల మీద మోసారు. ఇప్పుడు మహారాష్ట్ర బాధ్యతలు కూడా ఆయనకే అప్పగించారని తెలుస్తోంది. ఇప్పుడు ఇక ఏపీలో రిషి రాజు అనే వ్యక్తి అక్కడి అధికార వైసిపికి పనిచేస్తున్నాడు. ఇతర మాత్రమే కాకుండా ప్రణయ్ రాయ్ అనే ప్రసిద్ధ జర్నలిస్టు తో కలిసి జగన్మోహన్ రెడ్డి చాలా లోతైన సర్వే నిర్వహించాడు. అయితే ఎక్కడైతే ప్రజాభిమానాన్ని చూరగొనడంలో విఫలమైన ఎమ్మెల్యేలను జగన్ వెంట వెంటనే మార్చేస్తున్నాడు.

ఇది ఇటీవలి ఎన్నికల్లో కేసీఆర్ కు చేతకాలేదు. దాన్ని జగన్మోహన్ రెడ్డి చేతల్లో చూపిస్తున్నాడు. అయితే ఈ చర్యలు వైసీపీకి మళ్ళీ అధికారాన్ని కట్టబెడతాయా అంటే? ఎస్ అని చెప్పలేని స్థితి. వాస్తవానికి పీకే ను గతంలో బిహారి డెకాయిట్ అని చంద్రబాబు తిట్టాడు. కానీ అదే పీకేతో ప్రస్తుతం ఏపీలో పని చేయబోతున్నాడు. ఈ పీకే మాత్రం ఏం తక్కువ కాదు.. ఎక్కడైతే అధికారంలోకి వస్తుంది అని అనుకుంటాడో ఆ పార్టీకి వ్యూహకర్తగా మారిపోతాడు. వెంటనే అక్కడ తన మార్క్ వ్యూహాలను అమలు చేయడం మొదలుపెడతాడు. విజయాన్ని తన ఖాతాలో వేసుకుంటాడు. తమిళనాడులో డీఎంకే అధికారంలోకి వస్తుందని తెలిసి ఆ పార్టీకి వ్యూహకర్తగా మారిపోయాడు. సేమ్ బెంగాల్లో కూడా అలాగే.. ఇదే ప్రశాంత్ కిషోర్ పంజాబ్లో కాంగ్రెస్ కు పని చేస్తే అది అట్టర్ ఫ్లాఫ్ అయింది. మొన్నటికి మొన్న అసెంబ్లీ ఎన్నికలకు ముందు భారత రాష్ట్ర సమితితో కొద్దిరోజులు ట్రావెల్ చేశాడు.. కానీ కెసిఆర్ ఇద్దరి కంటే చాణక్యుడు కాబట్టి బయటికి తరిమేశాడు..సో ఇన్ని విషయాలు తెలిసి కూడా చంద్రబాబు పీకే ను ఎందుకు నమ్ముకున్నాడు? తెరవెనుక ఏవైనా వ్యవహారాలు నడిపిస్తున్నాడా? ఇండియా కూటమిలో యాక్టివ్ గా లేడు. ఎన్డీఏ కూటమిలోకి రానివ్వడం లేదు. సో పీకే ద్వారా ఏమైనా మంత్రాంగం నెరుపుతున్నాడా? ఈ ప్రశ్నలకు కాలమే సమాధానం చెప్పాలి. అన్నట్టు టిడిపి సోషల్ మీడియాను రాబిన్ శర్మ నడిస్తున్న నేపథ్యంలో.. ప్రశాంత్ కిషోర్ అతడు కలిసి పనిచేయగలుగుతారా? అనేది కూడా ఒకింత అనుమానమే. మరి ఈ పీకేతో ఎన్నికల గోదావరి చంద్రబాబు ఎలా ఈదుతాడో మరి?!

# వాళ్లను మారిస్తేనే క్లీన్ స్వీప్

నెల్లూరు, డిసెంబర్ 27,ఏపీలో ఎన్నికల వేడి మొదలైంది. గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీలన్నీ వ్యూహాలు ప్రారంభించాయి. అధికార వైసీపీ.. అనేక చోట్ల అభ్యర్థులను మారుస్తూ.. కొత్తగా ఇంన్చార్జిలను నియమిస్తూ ఎలక్షన్స్ హడావుడిని మొదట స్టార్ చేసింది. అయితే.. గతేడాది 100 శాతం ఫలితాలను అందించిన నెల్లూరు జిల్లా వైసీపీలో అనేక కొత్త పరిణామాలు చేటు చేసుకుంటున్నాయి. రానున్న ఎన్నికల్లో నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా ప్రస్తుత రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పోటీచేయనున్నారు. ఇప్పటికే ఆయనే అభ్యర్థిగా ప్రచారం కూడా స్టార్ట్ చేశారు. అయితే ఆయన జిల్లాలో మూడు చోట్ల అభ్యర్థులను మార్చాలని హైకమాండ్ ను పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. నెల్లూరు సిటీ, కావలి, ఉదయగిరిలో అభ్యర్థులను మార్చి తాను సూచించిన వారికి టికెట్ ఇవ్వకుంటే తాను ఎంపీగా పోటీ చేయనని స్పష్టం చేస్తున్నట్లు సమాచారం. ఆ ముగ్గురిని మార్చుకుంటే నేను పోటీ చేయనని వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెగేసి చెప్పినట్లు సమాచారం.నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్, ఆయన బాబాయి రూప్ కుమార్ యాదవ్ మధ్య తీవ్రమైన విభేదాలున్నాయి. సీఎం చెప్పినా వీరి మధ్య పరిస్థితి చక్కబడలేదు. దీంతో పాటు, అనిల్ కుమార్ కు వ్యతిరేకంగా మరి కొందరు వైసిపి నేతలు మాట్లాడుతున్నారు. కావలి నియోజకవర్గంలో ఎమ్మెల్యే రామిరెడ్డి రెడ్డి ప్రతాప్ కుమారెడ్డి, సుకుమార్ రెడ్డి మధ్య విభేదాలు ఇదే తీరుగా కొనసాగుతున్నాయి.ఉదయగిరిలో మేకపాటి రాజగోపాల్ రెడ్డితో.. ఐదుగురు నియోజవర్గ నేతలు కత్తులు దూస్తున్నారు. పార్టీ పెద్దలు నచ్చచెప్పినా అక్కడ పరిస్థితి మారడం లేదు. ఈ మూడు నియోజవర్గాల్లో సీఎం తోపాటు విజయసాయిరెడ్డి మరి కొందరు పెద్దలు స్థానిక నేతలతో మాట్లాడి రాజీచేసే ప్రయత్నాలు చేసి విఫలమయ్యారన్న ప్రచారం ఉంది. ఈ నేపథ్యంలో తాను ఎంపీగా పోటీ చేయాలంటే ఈ మూడు చోట్ల అభ్యర్థులను మార్చాలని వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.

# అభ్యర్ధుల ఎంపికపై మల్లగుల్లాలు



విజయవాడ, డిసెంబర్ 27, జనసేన అధినేత పవన్ కల్యాణ? ఈసారి ఎలాగైనా ప్రభుత్వంలో కీలక భూమిక పోషించాలని భావిస్తున్నారు. అందుకోసం ప్రతి అడుగు ఆచితూచి వేస్తున్నారు. అభ్యర్థుల ఎంపికలోనూ స్పష్టమైన వైఖరితో ముందుకు వెళుతున్నారు. ఎక్కువ సంఖ్యాబలంతోనే జనసేన అసెంబ్లీలోకి కాలుమోపాలన్న లక్ష్యంతో ఆయన పనిచేస్తున్నారు. ఇందుకోసం అన్ని రకాలుగా ఆయన ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే అభ్యర్థుల ఎంపికలోనూ ఆయన ప్రత్యేకంగా సర్వేలు చేయించుకుంటూ జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అందరూ ప్రచారం చేస్తున్నట్లు కేవలం ఇరవై సీట్లనే టీడీపీ పొత్తులో భాగంగా ఇస్తే కుదరదని చెప్పేందుకు కూడా ఆయన సిద్ధపడుతున్నట్లు సమాచారం. తనకు ప్రత్యేకంగా బలమున్న స్థానాలను పొత్తులో భాగంగా వదులుకునేందుకు కూడా జనసేనాని ఇష్టపడటం లేదు. అన్ని సామాజికవర్గాలకు ప్రాధాన్యత కల్పించాలన్న యోచనలో పవన్ ఉన్నారు. రాజ్యాధి కారానికి దూరంగా ఉన్న వర్గాలు, కులాల వారికి రాజకీయ సాధికారతతోనే ముందుకు తీసుకెళ్లాలన్న కృతనిశ్చయ్యంతో పవన్ ఉన్నారంటున్నారు. ఇప్పటికే అభ్యర్థుల ఎంపికలో ఆయన అనేక కసరత్తులు ప్రారంభించారు. ఈ నెల 14వ తేదీ నుంచి అభ్యర్థుల ఎంపికపై అధ్యయనం చేస్తున్న పవన్ కల్యాణ్ ఇప్పటికే ఇరవై స్థానాలకు సంబంధించి అభ్యర్థుల ఎంపిక పూర్తయినట్లు తెలిసింది. ఇది మొదటి విడత మాత్రమేనని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఏపీలోని ఎనభై నుంచి ఎనభై ఐదు స్థానాలపై అధ్యయనం చేసి జనసైనికులు సంతృప్తిపడేలా సీట్లు దక్కేలా పవన్ ప్లాన్ చేసుకుంటున్నారని విశ్వసనీయంగా అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. ప్రజారాజ్యం నుంచి తనతో కలిసి నడిచిన వారికి అన్యాయం చేయకూడదన్న లక్ష్యంతో పవన్ ఉన్నారంటున్నారు. అదే జరిగితే టీడీపీ ఇరవై నుంచి ఇరవై ఐదు స్థానాలతో సరిపెడితే సరిపోదు. అందుకు పవన్ కల్యాణ్ ఒప్పుకునే అవకాశాలు కూడా ఉండవనే తెలుస్తోంది. కనీసం నలభై నుంచి నలభై ఐదు స్థానాల్లో విజయం తథ్యమని సర్వేల్లో తేలిందని చెబుతున్నారు. అదే సమయంలో మరో 30 స్థానాల్లో జనసేన విజయానికి చేరువలో ఉందని పవన్ కల్యాణ్ కు అందిన నివేదికల్లో స్పష్టమయిందని తెలుస్తోంది. తెలంగాణ ఎన్నికల్లో కూకట్‌పల్లిలో ఒకరోజు పవన్ కల్యాణ్ పర్యటిస్తేనే నలభైవేల ఓట్లు వచ్చాయని గుర్తు చేస్తునారు. అందుకోనవే తక్కువ ఇస్తే తీసుకునేందుకు పవన్ సిద్ధంగా లేరని తెలుస్తోంది. గౌరవప్రదమైన సంఖ్య పొత్తులో భాగంగా వస్తేనే అడుగు ముందుకు పడుతుందన్న ఆలోచనలో జనసేనాని ఉన్నారని చెబుతున్నారు. తొలి నుంచి పవన్ కల్యాణ్ చెబుతున్నట్లుగా ఆయన ఒక వ్యూహం ప్రకారమే ముందుకు వెళుతున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు కూడా అంగీకరించేలా పవన్ కల్యాణ్ సీట్లలో బలాబలాలను లెక్కలతో సహా వివరించేందుకు సిద్ధపడుతున్నారని విశ్వసనీయంగా తెలుస్తోంది. అన్ని కులాల వారినీ సంతృప్తి పర్చేలా అభ్యర్థుల ఎంపిక ఉంటుందని చెబుతున్నారు. రెండు పార్టీలు కలిసినా ఓట్లు బదిలీ కావాలంటే ఇరు పార్టీల సీట్ల సంఖ్య చాలా ముఖ్యమవుతుంది. తగినన్ని సీట్లలో పోటీ చేస్తేనే రెండు పార్టీల నుంచి మరొకరికి ఓట్లు బదిలీ అయ్యే అవకాశాలున్నాయి. ఇదే విషయాన్ని చంద్రబాబుతో జరగనున్న సమావేశంలో పవన్ స్పష?టం చేయనున్నట్లు తెలిసింది. తక్కువ సీట్లు తీసుకుని త్యాగం చేసే పరిస్థితుల్లో జనసేన లేదన్న సంకేతాలను ఇప్పటికే పవన్ కల్యాణ? సైకిల్ పార్టీ అధినేతకు పంపినట్లు సమాచారం. త్యాగాలు ఒకరు మాత్రమే చేస్తే సరిపోదని, రెండు వైపుల నుంచి ఉండాలన్నది పవన్ ఆకాంక్షగా చెబుతున్నారు. మొత్తం మీద ఒక వ్యూహం ప్రకారమే పవన్ కల్యాణ్ పొత్తులో భాగంగా సీట్లను ఖరారు చేసే పనిలో ఉన్నారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఇప్పుడు పవన్ ను కాదని టీడీపీ కూడా వేరే దారి చూసుకోలేని పరిస్థితిలో పవన్ చంద్రబాబును నెట్టేశారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. మరి పవన్ కల్యాణ్ సీట్ల సర్దుబాటు విషయంలో ఎలాంటి అడుగు వేస్తారోనన్న ఆసక్తి రాజకీయ వర్గాల్లో నెలకొంది.

# ఫ్యాన్ లో కీలక వికెట్లు

రాజమండ్రి, డిసెంబర్ 27, ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో జంపింగ్ లు ఎక్కువవుతున్నాయి. టిక్కెట్ ఆశించి భంగపడిన నేతలు.. కూటమి గెలుస్తుందన్న నమ్మకంతో ఉన్న లీడర్లు తమ దారి తాము చూసుకునే ప్రయత్నంలో పడ్డారు. అధికార పార్టీ నుంచి బయటకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే జగ్గంపేట్ ఎమ్మెల్యే జ్యోతుల చంటి బాబు తెలుగుదేశం పార్టీలో చేరేందుకు ముహూర్తం ఫిక్స్ చేసుకున్నారు. ఈ నెల 6వ తేదీన ఆయన టీడీపీలో చేరేందుకు సిద్ధం అయ్యారు. అదే సమయంలో తూర్పు గోదావరి జిల్లా నుంచి మరికొందరు నేతలు కూడా తమ దారి తాము చూసుకునేందుకు రెడీ అయి పోయారు. జనసేనలోకి కొందరు, టీడీపీలోకి మరికొందరు వెళ్లేలా ప్లాన్ చేసుకుంటున్నారు. సీట్ల విషయంలో అదే టార్గెట్ ఎమ్మెల్సీగా ఎన్నికై... తాజాగా వైసీపీకి చెందిన ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ కూడా పార్టీకి గుడ్ బై చెప్పనున్నారని తెలిసింది. ఆయన జనసేనలో చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. వంశీకృష్ణ శ్రీనివాస్ గ్రేటర్ విశాఖ మేయర్ పదవిని ఆశించారు. అయితే జగన్ ఆ పదవి ఇవ్వకుండా వంశీకృష్ణ శ్రీనివాస్ ను ఎమ్మెల్సీని చేశారు సామాజిక సమీకరణాల నేపథ్యంలో మేయర్ పదవిని హరికుమారికి ఇచ్చారు. అప్పటి నుంచే కొంత అసంతృప్తితో ఉన్న వంశీకృష్ణ శ్రీనివాస్ ఎన్నికల సమయం దగ్గర పడుతున్న సమయంలో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆయన గత ఏడాది స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. అయినా ఎమ్మెల్సీ పదవి కాదనుకుని ఆయన పార్టీ మారేందుకు సిద్ధమవుతున్నారు. తన వర్గం కార్పొరేటర్లతో... ఆయనతో పాటు తన వర్గం కార్పొరేటర్లతో పార్టీ మారేందుకు అంతా ?ద్ధం చేసుకుంటున్నట్లు ప్రచారం జరుగుతుంది. విశాఖ జిల్లాలో జనసేన, టీడీపీకి బలం ఎక్కువగా ఉండటం, తాను అనుకున్న పదవి దక్కకపోవడంతోనే వైసీపీకి వంశీకృష్ణ శ్రీనివాస్ ప్యాకప్ చెబుతున్నట్లు అర్థమవుతుంది. ఆయన ఎమ్మెల్యేగా పోటీ చేయాలని భావిస్తున్నారు. జనసేన నుంచి అయితే సులువుగా గెలిచే అవకాశాలున్నాయని భావించి ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిసింది. రేపు జనసేన అధినేత పవన్ కల్యాణ్ తో మర్యాదపూర్వకంగా భేటీ అవుతారని సమాచారం. రేపు పవన్ కల్యాణ్ కాకినాడ వస్తున్న సందర్భంగా ఆయనను కలిసేందుకు వంశీకృష్ణ శ్రీనివాస్ ప్లాన్ చేసుకున్నారని చెబుతున్నారు ఇప్పటికే తన అనుచరులకు సమాచారం ఇచ్చిన వంశీకృష్ణ శ్రీనివాస్ అందుకు అంతా ప్రిపేర్ చేసుకుంటున్నారు. ఇప్పటికే ఈ వార్త ప్రచారంలోకి వచ్చినా ఆయన మాత్రం దానిని ఖండించకపోవడంతో వంశీకృష్ణ శ్రీనివాస్ పార్టీ మారడం ఖాయంగా కనిపిస్తుంది. పవన్ కల్యాణ్ నుంచి కూడా గ్రీన్ సిగ్నల్ లభించడంతోనే ఆయన జనసేనలో చేరికకు ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు చెబుతున్నారు. అయితే జగన్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చినా దానిని కాదనుకుని పార్టీ మారడం ఏంటని వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. మేయర్ పదవి దక్కనంత మాత్రాన పదవులు ఇచ్చిన పార్టీని కాదని ఎన్నికల సమయంలో వెళ్లిపోవడం సరికాదన్న అభిప్రాయం వైసీపీ నేతల్లో వ్యక్తమవుతుంది. మరి ఆయన వెంట ఎవరెవరు వెళ్లనున్నారన్నది మాత్రం ఇంకా క్లారిటీ రాలేదు. కానీ విశాఖ వైసీపీలో ఇది కుదుపుగానే భావించాలి.

# ఛలో ఆంధ్రా ఊటీ



విశాఖపట్టణం, డిసెంబర్ 27, ఆంధ్రా ఊటి అరకులోయ కాశ్మీర్‌ను తలపిస్తోంది. భానుడి లేలేత కిరణాలతో మంచుకొండలు మిరుమిట్లు గొలుపుతున్నాయి. మరోవైపు కొండలపై దట్టంగా అలముకున్న పొగ మంచు నురగలు కక్కుతున్న పాలసముద్రాన్ని తలపిస్తోంది. అల్లూరి జిల్లా ఏజెన్సీ లో దట్టంగా కురుస్తున్న పొగమంచు సోయగాలతో ప్రకృతి పర్యాటకులను రారమ్మంటోంది. వీకెండ్ కు తోడు క్రిస్మస్ వరుస సెలవు దినాలు కావడంతో పర్యాటకులు అరకువైపు పరుగులు తీస్తున్నారు. మేఘాల కొండలైన వంజంగి, మాడగడ కు పర్యాటకులు పోటెత్తారు. ముందే వచ్చిన సీజన్ తో ఎంజాయ్ చేస్తున్నారు సందర్శకులు. పాడేరు ప్రాంతంలోని వంజంగి మేఘాల కొండ తో పాటు.. అరకు లోయలోని మాడగడ మేఘాల కొండల్లో పాల సముద్రాన్ని తలపించేలా పొగ మంచు కొమ్ముకుంది. ఇక్కడి సుందర దృశ్యాలు చూసేందుకు జనం క్యూ కడుతున్నారు. సూర్యోదయం వేళ కొండల మధ్య లోయలో పాల సముద్రాన్ని తలపిస్తున్న మేఘాల అందాలను ఆస్వాదిస్తున్నారు సందర్శకులు. పొగమంచుతో పాటు చల్లనిగాలులు తోడవడంతో కూల్ వాతావరణాన్ని ఎంజాయ్ చేస్తున్నారు పర్యాటకులు. అరకు, పాడేరు, చింతపల్లి ఏజెన్సీలకు క్యూ కడుతున్నారు సందర్శకులు. తెల్లవారు జాము నుంచే మాడగడ, వంజంగి వ్యూ పాయింట్ల తో పాటు లంబసింగిలో సందర్శకులు సందడి చేశారు.సూర్యోదయంలో అద్భుతమైన దృశ్యాలను చూస్తూ సెల్ఫీలలో బంధిస్తూ కేరింతలు కొట్టారు. మాడగడలో పర్యాటకలను ఆకట్టుకునేందుకు ప్రత్యేకంగా దింసా నృత్యాలను ఏర్పాటు చేశారు. వందలాది గా వాహనాలు అరకుకు తరలి వస్తుండడంతో ఘాట్ రోడ్లలో పలు చోట్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. టూరిస్ట్ లు అధికంగా రావడంతో అద్దె గదులకు బాగా డిమాండ్ ఏర్పడింది. ప్రభుత్వ, ప్రయివేటు హోటళ్లు పూర్తిగా నిండి పోతున్నాయి. రూములు దొరక్క చాలామంది ఖాళీ ప్రదేశాల్లో చిన్న చిన్న గుడారాలు వేసుకుని ఎంజాయ్ చేస్తున్నారు. పర్యాటకులు చలి మంటలు వేసుకొని రోడ్లపై గడుపుతున్నారు. మరికొందరు వాహనాల్లోనే రాత్రి గడుపుతున్నారు. ఈ మధ్యకాలంలో ఇంత భారీ స్థాయిలో పర్యాటకులు సందర్శనకు రావడం ఇదేనని చిరువ్యాపారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# రాష్ట్ర వైసిపి అధికారంలో ఉంటేనే బీసీలకు న్యాయం జరుగుతుంది: ఎమ్మెల్యే కొడాలి నాని

గుడివాడ : ఆంధ్రప్రదేశ్‌లో బిసి సోదరులకు మేలు చేసేందుకే సీఎం జగన్ ప్రభుత్వం కులగణన చేపట్టిందని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే బీసీలకు న్యాయం జరుగుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. బుధవారం స్థానిక జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాల వద్ద బిసి సంఘ ప్రధమ వార్షికోత్సవ వేడుకలు గుడివాడ నియోజకవర్గ అధ్యక్షుడు దారం నరసింహారావు, మహిళా విభాగ అధ్యక్షురాలు యశోద యామినిదేవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావులకొల్లు మల్లేశ్వరరావుల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమలో పాల్గొన్న కొడాలి నాని బిసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ బిసి భవన్ నిర్మాణానికి 2వేల గజాల స్థలం మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు యన్.మారేష్, సంఘ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు మహేందర్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పుల్లయ్య, శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ పురుషోత్తం, నాయకులు షేక్ సయ్యద్,



వైసిపి పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, యూత్ అధ్యక్షుడు మెరుగు మాల కాళీ, చింతల భాస్కరరావు, నైనవరపు శేషుబాబు, మండలి హనుమంతరావు, గొల్ల రామకృష్ణ, దారం ఏడుకొండలు, అల్లం రామ్మోహన్రావు తదితరలు పాల్గొన్నారు.

